# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త
శుక్రవారం 26, మే 2023 16 పేజీలు



16లో...



## మనోహరంగా రామయ్య కళ్యాణం, పట్టాభిషేకం


2వ పేజీలో...

## వేగంగా గ్రీన్ ఫీల్డ్ హైవే.. నిర్మాణం

ఐదు ప్యాకేజీలు - ఏడు ఎగ్జిట్లు

వైజాగ్ టూ హైదరాబాదుకు 56 కి. మీ. దూరం ఆదా

వచ్చే ఏడాది నాటికి నిర్మాణాల పూర్తికి అధికారుల కసరత్తు

**సత్తుపల్లి, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వంచే ఖమ్మం టూ దేవరపల్లి వరకు నేషనల్ హైవేస్ అథారిటీస్ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) 163 కి. మీటర్ల దూరం నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. పచ్చటి పొలాల మధ్య అత్యంత ఆహ్లాదక వాతావరణంలో రోడ్డుకు ఇరువైపులా నాలుగు లైన్లు చొప్పున నిర్మిస్తున్నటువంటి ఈ రహదారి పై వాహనదారులు ఆహ్లాదకర వాతావరణంలో ప్రయాణించనున్నారు. ఈ రహదారి నిర్మాణం మూలంగా వైజాగ్ టూ హైదరాబాద్‌కు 56 కి.మీ దూరం కలిసి రానుంది.




పేట రాజకీయాల్లో అనుకున్నదే అవుతున్నది

విడిపోయిన స్నేహితుల రహస్య సమావేశం

అధికారపార్టీకి ఝలక్

## వాళ్లిద్దరూ.. ఒకటయ్యారు

2లో..

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

పొంగులేటి శ్రీనివాసరెడ్డి బిఆర్ఎస్‌ని అధికారికంగా వదిలేసిన సందర్భంగా నియోజకవర్గ రాజకీయాల్లో ఒక ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఓ సీనియర్‌కి తన ఆప్త మిత్రునికి మధ్యన విబేధాలు పొడసూపాయి. "సీనియరేమో" పొంగులేటి వెంటుండిపోగా., ఆప్పుడు మాత్రం ఎంఎల్ఎ వేలట్టుకు నడిచారు. వీరిద్దరూ వాస్తవానికి ఇలా విడిపోయే పరిస్థితేమీ కాదు. ఈ బంధం అంత ధృఢమైంది. దీంతో సర్వత్రా ఇదే చర్చ నడిచింది.




## గాలి,వాన.. బీభత్సం

-భారీ వృక్షాలు నేలమట్టం

-లేచిపోయిన ఇంటి కప్పులు

-33 కెవి కరెంటు పోల్స్, ట్రాన్స్‌ఫార్మర్‌లు నేలమట్టం

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా గాలి, వాన బీభత్సంతో పలుచోట్ల భారీ వృక్షాలు నేలకొరిగాయి. కరెంట్ స్తంభాలు విరిగి పడ్డాయి. ట్రాన్స్ఫార్మర్‌లు నేల మట్టయ్యాయి. 33 కెవి లైన్ ధ్వంసం అయింది. మొరంపల్లి, బంజర, బూర్గంపహాడ్, లక్ష్మీపురం, నికిరేపేట తదితర గ్రామాల్లో కరెంటు స్తంభాలు పడిపోయాయి. లక్ష్మీపురం గ్రామంలో ప్రధాన రహదారిపై భారీ వృక్షాలు విరిగిపడ్డాయి.




16లో..

## మోటర్ సైకిళ్ల దొంగలు అరెస్టు

-రూ.4.50లక్షల విలువగల 7 మోటర్ సైకిళ్లు స్వాధీనం

-మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు











## గ్రానైట్ పరిశ్రమ సమస్యలను, మౌలిక వసతులను త్వరలోనే పరిష్కరిస్తాం

5లో..

-ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ,సుడా చైర్మన్ విజయ్‌కుమార్




## వేగంగా గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణాలు

(మొదటి పేజీ తరువాయి..)

**రూ. 2 వేల 200 కోట్లతో నిర్మాణ పనులు :** ఖమ్మం టూ దేవరపల్లి వరకు నిర్మించతలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేల 200 కోట్లు వెచ్చించనుంది. ఈ రోడ్ల నిర్మాణాలకు రైతుల నుంచి 1330 ఎకరాల భూమిని సేకరించి రైతులకు నష్ట పరిహారంగా రూ. 200 కోట్లు ప్రభుత్వం చెల్లించింది. 163 కి.మీటర్ల దూరం నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే కు 5 ప్యాకేజీలుగా ప్రభుత్వం టెండర్లు పిలవగా, 1,2,3 ప్యాకేజీలను తెలంగాణ రాష్ట్రంలోని హెచ్‌జి.ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ కంపెనీ లిమిటెట్ జయపూర్ దక్కించుకోగా 3,4 ప్యాకేజీలు చింతలపూడి మండలం రేచర్ల నుంచి దేవరపల్లి వరకు కేఎంవి కంపెనీ ఆంధ్రా వారు దక్కించుకున్నారు. ఈ రహదారి పనులు ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు నుండి వైరా మండలం సోమవారం వరకు 33 కి. మీ 1వ ప్యాకేజీ కాగా, ఈ ప్యాకేజీకి రూ. 770 కోట్లు కేటాయించగా, 2 ప్యాకేజీ సోమవారం నుండి పెనుబల్లి మండలం ముత్తగూడెం వరకు రూ. 630 కోటున కేటాయించగా, 3 వ ప్యాకేజీ ముత్తగూడెం చింతలపూడి మండలం రేచర్ల వరకు రూ. 820 కోట్లు కేటాయించగా, ఇక్కడ వరకు హెచ్‌జి.ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ కంపెనీ లిమిటెట్ జయపూర్ వారు నిర్మిస్తున్నారు. 4వ ప్యాకేజీ రేచర్ల నుండి జంగారెడ్డి సమీప గుండుగొలను (మెటన ఆంజనేయస్వామి), 5వ ప్యాకేజీ గుండుగొలను నుండి దేవరపల్లి వరకు కెఎంవి కంపెనీ ఆంధ్రా వారిచే ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ ఐదు ప్యాకేజీలతో వేగంగా నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే మార్గ మధ్యలో ఏడు ప్రాంతాలలో ఎగ్జిట్ (దారి)ఇవ్వడం జరిగిందని నేషనల్ ఎహైవేస్ అథారటీస్ ఆఫ్ ఇండియా అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటి వరకు 10 శాతం బీటి నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని వారు అన్నారు. గ్రీన్ హైవే నిర్మాణ పనులు 2022 సెప్టెంబర్‌లో ప్రారంభమైనప్పటికీ వచ్చే ఏడాది నాటికి నిర్మాణాలు పూర్తి చేయనున్నట్లు నేషనల్ హైవేస్ అథారిటీస్ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు డైరెక్టర్ గొల్ల దుర్గా ప్రసాద్ ప్రభాతవార్తకు తెలిపారు . వేంసూరు, లింగగూడెం మధ్య , కల్లూరు మండలం లింగాల వద్ద రెండు చోట్ల ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల సూచనల మేరకు ఎగ్జిట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు అన్నారు.

## వాళ్ళిద్దరూ ఒకటయ్యారు

(మొదటి పేజీ తరువాయి..)

"చూశారా రాజకీయాలు ఎంత పనిచేశాయో.,ఇందులో స్నేహానికి కూడా విలువ ఉండదు కదా".. అనుకుంటూ అంతా విస్మయానికి గురయ్యారు. ఆ సీనియర్ మాత్రం తన మిత్రుణ్ణి తనతోనే ఉంచుకోడానికి చేయని ప్రయత్నాలు లేవు. మనమిలా విడిపోతే అందరిలో పలచనవుతామని, కొద్దిరోజుల అధికారానికి లొంగిపోతే తరువాత ఇబ్బందులొస్తాయని, ఈవిధంగా అనేక మాటలు చెప్పినా.,ఆ మిత్రుడు వినలేదు. ఎంఎల్ఎ మెచ్చా నాగేశ్వరరావుతోనే తన "ప్రాణం-ప్రయాణ" మని భీష్మించుక్కూర్చున్నారు. ఇక చేసేదేంలేక ఆ సీనియర్ మధన పడ్డారు. ఆ మిత్రుడి ఎదుగుదలకు తానెంత సాయపడినా చివరికి విశ్వాసఘాతుకమే మిగిలిందని నొచ్చుకున్నారు. ఒకరి సహకారంతో తాను పైకిరాలేదని, స్థానికంగా తన కుటుంబ రాజకీయ నేపథ్యమే తననింతవాణ్ణి చేసిందంటూ..మిత్రుడు కౌంటర్ ఎటాక్ ఇస్తున్నారు. కొద్దిరోజులుగా ఇదొక వినోదంలా తయారయింది. ఈ పర్యవసానం మాత్రం రెండు వర్గాలుగా విడదీసి రాజకీయాన్ని రసకందాయంలో పడేసింది. పంతాలూ పట్టుదలలు ఒకింత కక్ష కూడా పెరగడం సహజంగానే జరిగిపోయింది. వీరిద్దరూ ఇలా వేరైపోవడాన్ని వింతగా చూశారంతా. ఐతే ఇదంతా రాజకీయంగా ఒక నాటకమని.,ఎప్పటికైనా వీళ్ధిరూ ఒకటేనని, ఏదో అలా తాత్కాలిక రాజకీయ ప్రయోజనాలకోసం కలిసి ఆడుతున్న డ్రామాగా కూడా చాలామంది ప్రజలు వీరి ఎడబాటుని విశ్వసించలేదు. ఐతే తీవ్ర మనస్పర్ధలు మాత్రం నిజమే. అందుకు ఒక ఉదాహరణని ఇక్కడ చెప్పకతప్పదు. ఈమధ్యన అటవీరేంజర్ వ్యవహారం ఒకదాంట్లో జూనియర్ మిత్రుడు.,తన సీనియర్ మిత్రుడికి కనీసం కుర్చీ కూడా ఆఫర్ చేయకుండా అర్ధగంట పాటు నిలబెట్టారు. ఆ గదిలో ఆ సమయంలో ఒక కుర్చీ మాత్రమే ఉన్నది. ముందుగా జూనియర్ వెళ్ళి అక్కడున్న ఒకేఒక కుర్చీలో తను కూర్చున్నాడు. కొన్ని క్షణాల తరువాత అక్కడికి వచ్చిన సీనియర్ కి రెండో ఛైర్ లేదు. అలాంటి సమయంలో ముందుగా కూర్చున్నవారు లేచి ఇతరులను గౌరవించాలి. కానీ అక్కడ అలా జరగలేదట. తోటి సీనియర్ మిత్రుడు నిలబడి ఉన్నా కనీసం ఇతను కుర్చీలోంచి లేవలేదట. దీన్ని ఆ సీనియర్ చాలా అవమానంగా భావించారు. ఈ సంఘటన వాళ్ళిద్దరి మధ్య దూరాన్ని శాశ్వతంగా పెచిందనే అందరూ భావించారు. కానీ ఇంతలో అంతా తల్లకిందులైంది.

**ఆ ఇద్దరు మిత్రుల రహస్య సమావేశం :**

ఇక ఈ జన్మలో కలవరనుకున్న ఆ ఇద్దరు స్నేహితులూ మళ్ళీ రహస్య సమావేశం పెట్టారు. తానెప్పుడూ నీ మనిషినే అంటూ రెండవ వారు సర్దిచెప్పే ప్రయత్నం చేశారని తెలిసింది. కానీ మొదటి సీనియర్ మాత్రం తనకు ఇతని ద్వారా జరిగిన అవమానాన్ని జీర్ణించుకోవడంలేదనే సమాచారం కూడా ఉన్నది. రాజకీయాల్లో డబుల్‌గేమ్స్‌ని అటుఇటు ఇద్దరూ నమ్మరు. నష్టపోయేది గోడమీదిపిల్లులే. ఐతే ఈ "ఇద్దరు మిత్రులకథ" కి ఇంత ప్రాధాన్యత ఎందుకివ్వాల్సి వచ్చిందంటే వీళ్ళిద్దరూ రాజకీయ ప్రముఖులే కాబట్టి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఈ కలయికని ప్రత్యేకంగా చెప్పుకోవాలి. జనం అనుకున్నట్లుగా కలిసే ఇద్దరూ నాటకమాడారా అనే సందేహాలు వస్తున్నాయి కూడా.

# బిజెపి ప్రభుత్వ మతోన్మాద విధానాలను వ్యతిరేకిద్దాం

### రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి

**మామునూర్ ప్రభాతవార్త మే 25:**

సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బిజెపి కార్పొరేట్ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉర్సు గుట్ట ఆర్ఎస్ భవన్ కార్యాలయంలో మాలోతు సాగర్ ఆధ్యక్షతన సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియూ రాష్ట్ర నాయకురాలు కాసు ముధవి హజరై మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలో తొమ్మిదేళ్లుగా సరళీకృత ఆర్థిక విధానాలు వ్యవహరించడం వలన సంఘటిత అసంఘటిత రంగంలో ఉద్యోగులు కార్మికుల జాతీయ సమ్మెలు రాష్ట్ర వ్యాప్త పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి ఓటమి తప్పదని భయంతో కార్మిక వర్గ ఐక్మతను పక్కదారి పట్టించేందుకు బిజెపి ఆర్ఎస్ఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి అన్నారు. మతాన్ని రాజకీయ స్వార్థంకోసం దుర్వినియోగం చేస్తూ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలు ఎండగడుతూ సిఐటియు జాతీయ కమిటీ మతోన్మాద వ్యతిరేక క్యాంపెనుకు పిలుపునిచ్చింది. జిల్లాలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా చేయాలన్నారు.



సిఐటియూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం రంగ సంస్థలను ప్రైవేటుకరించడం నేషనల్ మానిటేషన్ కార్పొరేట్ శక్తుల ప్రభుత్వ రంగ సంస్థలను తెగ నమ్మడం ఎల్ఐపి బ్యాంకింగ్ రంగం ఆర్థిక సంస్థలను బలహీన పరచడం రైల్వేలు పోర్టులు బొగ్గు గనులు టెలికాం విద్యుత్తు నేషనల్ హైవేలు పెట్రోలియం కంపెనీలు భూములు స్టీల్ ప్లాంట్లు ప్రభుత్వ రంగ గోదాములు కీలక రంగాలు అన్నిటిని కూడా ఆస్తులను తాకట్టు పెట్టి ప్రభుత్వానికి ఆదాయం లేకుండా నిరుద్యోగం పెంచే విదంగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు. బిజెపి కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు అనుసరిస్తుది పెద్ద ఎత్తున కార్మిక ఐక్యంగా ఉండి ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఆఫీస్ బేరర్ అక్కనపల్లి యాదగిరి రాధిక మీరు షాజియా గున్నాల ప్రభాకర్ ఓదెలు దివ్య కిరణ్ మహబూబ్ సదానందం రమేష్ రవీందరు తదితరులు పాల్గొన్నారు.

## గాలివాన బీభత్సం

(మొదటి పేజీ తరువాయి..)

అదే గ్రామంలో మరికొన్ని చోట్ల ఇంటి పైకప్పులు రేకులు లేచిపోయాయి. గాలి దుమారంతో ఒకసారిగా జనజీవనం స్తంభించింది.

## పోలింగ్ బూత్‌ల ఏజెంట్లను నియమించిన సీపీఐ మండల కమిటీ



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం ముదిగొండ బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి ముువ్వ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బూర్గంపహాడ్‌లో మొత్తం ఆరు పోలింగ్ బూతుల ఉన్నాయని, ఒక్కొక్క బూత్‌కి నలుగురు చొప్పున 24 మంది బూత్ ఏజెంట్లు గురువారం నియమించడం జరిగిందని తెలిపారు. మిగతా గ్రామాలలో కూడా దాదాపు పోలింగ్ బూత్ ఏజెంట్లు నియామకం పూర్తి అయిందని, ఈనెల 27వ తేదీన మణుగూరులో జరగబోయే బూత్ ఏజెంట్ల సమావేశానికి అందరూ తప్పక హాజరుకావాలని కోరారు. 27న మణుగూరులో బూత్ ఏజెంట్లకు శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. అలాగే జూన్ 4వ తేదీన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాల మీద భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోకల వెంకన్న, పుష్పరాజు, మాడిశెట్టి రాము, పుట్టి వెంకట్, పుట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ బాలికల పాఠశాలలో టీచింగ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

తెలంగాణ మైనార్టీ బాలికల పాఠశాల-1 బూర్గంపహాడ్‌లో ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్ట్(ఔట్ సోర్సింగ్ విభాగంలో)(టీజీటీ ఇంగ్లీష్) భర్తీ చేయుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మైనార్టీ సంక్షేమ శాఖ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈనెల 27 నుంచి 30 వరకు పని దినాలలో మాత్రమే సంబంధిత పాఠశాల నందు బయోడేటాతో పాటు ఎనీ డిగ్రీ, బిఈడీ విత్ ఇంగ్లీష్ మెథోడాల్జీ విద్యార్హత నకలు, కాపీలు సమర్పించి డేమో ఇవ్వాలని, ఈ అవకాశం కేవలం 25-44 సంవత్సరలు వయసు కలిగి, రెండు నుండి ఐదు సంవత్సరాల బోధనానుభవం కలిగిన స్త్రీలకు మాత్రమేనని, అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులను సంబంధిత తేదీలలో ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటలలోపు సమర్పించగలరని, ఇతర వివరాలకు 7995057880 ,9553745430 ఫోన్ నెంబర్లకు సంప్రపదిచాలని సూచించారు.

## సాయి అశ్రిత్ కు అభినందనల వెల్లువ

### ఘనంగా సన్మానించిన టిజీవో ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు

**వరంగల్ ప్రభాతవార్త మే 25:**



ఆల్ ఇండియా యు.పీ.ఎస్.సి.పరీక్షలో హనుమకొండ జిల్లా నండి నలభైవ ర్యాంకు సాదించిన అమర్ తనయుడు సాయి అశ్రిత్‌కు ప్రముఖుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం టీ.జీ.వో.స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ ఎన్న మనేని జగన్ మోహన్ రావు అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా టిజివో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూష్పగుచ్ఛాన్ని అందిస్తూ అంభినందించినారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రావు మాట్లాడుతూ కఠోర కృషితో చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించడం కష్టతరం కాదని దానికి సాయి అశ్రిత్ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షుడు అంజద్ అలీ, కార్యదర్శి డా.ప్రవీణ్ కుమార్, సంపత్ కుమార్, సంజీవరెడ్డి, గెజిటెడ్ పెన్షనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు హసన్, సురేష్ కుమార్, మాధవరెడ్డి, రాజేష్ కుమార్, తదితర సంఘ ఉద్యోగులు ఉన్నారు.

# పలు సమస్యలపై సిఎంకు ఎమ్మెల్యే మెచ్చా వినతి

**అశ్వారావుపేట రూరల్/ దమ్మపేట, మే 25 (ప్రభాతవార్త):**
రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను హైదరాబాద్‌లోని బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో కలుసుకున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అశ్వారావుపేటలో 24గంటల వైద్య సేవలు, డయాలసిస్ సెంటర్, బ్లడ్ బ్యాంక్ ఇతర వసుతులు ఏర్పాటు చేసినందుకు, 4 మండలాలకు సెంట్రల్ లైటింగ్ మంజూరి పట్ల, ముఖ్యంగా పోడుపట్టాలు కల్పిస్తున్నందుకు గాను కెసిఆర్‌కు, హరీష్‌రావులకు మెచ్చా కృతజ్ఞతలు తెలిపారు. అంతే కాకుండా అశ్వారావుపేటలో 100 పడకల ఆసుపత్రిని మంజూరి చేయాలని, మార్చురి మంజూరి చేయాలని, వినాయకపురం,



పట్వారిగూడెం, దమ్మపేటలలో 24గంటల వైద్యులను అందుబాటులోకి తేవాలని, చంద్రుగొండ మండలంలో వెంగళరావు ప్రాజెక్టు గురించి, సీతారామప్రాజెక్టు ద్వారా భూమి కోల్పోయిన వారిలో కొంత మందికి నష్టపరిహారం అందక పోవడంపై వినతులు అందజేశారు. ఈ



విషయాలపై ముఖ్యమంత్రి కెసిఆర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అంతే కాకుండా రాష్ట్ర మంత్రులు అల్లోల ఇంద్రకిరణ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డిలను కలుసుకున్న మెచ్చా నియోజకవర్గంలో గల పలు సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు.

## పండితాపురంలో వైభవంగా సీతారామచంద్రస్వామి దేవాలయం
# విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**కామేపల్లి, మే 25, (ప్రభాతవార్త) :**
పండితాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. వేడుకలను భక్తులు తన్మయంతో తిలకించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, జట్పీటీసీ బి వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, లింగాల ఎంపీటీసీ రాంరెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్



దమ్మాలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఆర్ గోపిరెడ్డి, జిల్లా నాయకులు మద్దినేని రమేష్‌బాబులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. మహా అన్నదానంలో సుమారు 8వేల మంది భక్తులు



పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు గుంటుపల్లి వెంకట్రావు, దొడ్డ నాగేశ్వరరావు, మొగిలి శ్రీను, బత్తుల ఉపేందర్, దొడ్డ వేణు, బత్తుల నాగరాజు, చల్లా మల్లయ్య, అనురాధ, జక్కంపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి భూమి పూజ

**కామేపల్లి, మే 25, (ప్రభాతవార్త) :**
మండల కేంద్రంలో కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణం కార్యక్రమంలో భాగంగా బ్రహ్మశ్రీ మాదవన్ నంబూరి కేరళ గురుస్వాములచే పూజా కార్యక్రమాలు గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో



నిర్వహించారు. ఉదయం 6గంటలకి గణపతి హోమం, 7:30కి మృత్యుంజయ హోమం, 9:30కి భూకణం శుద్ధి, సాయంత్రం 5గంటలకి సర్వ దోశ పరిహారణ శాంతి హోమం చేశారు. అనంతరం అయ్యప్ప స్వామి దేవాలయం



నిర్మాణంకు భూమి పూజను సాంప్రదాయబద్ధంగా నిర్వహజించారు. ఈ పూజా కార్యక్రమాల్లో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలంగాన స్టేట్ దాసరి భాస్కర్‌రావు, అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుప్తా చంద్రశేఖర్, అఖిలభారత అన్నదాన ట్రస్ట్ చైర్మన్ తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి, కొప్పూరి భాస్కరరావు, కామేపల్లి మండల రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, గ్రామ పెద్దలు అజ్మీర రామదాసు నాయక్, భూక్యా లాలు, భూక్యా శ్రీను నాయక్ పాల్గొన్నారని కామేపల్లి అయ్యప్ప భక్త మండలి కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్త మండలి అధ్యక్షులు కన్నమాల వెంకటేశ్వర్లు ప్రజలను కోరారు. ఈ పూజా కార్యక్రమంలో కమిటీ సభ్యులు భాగం రామారావు, గట్ల వెంకటేశ్వర్లు, కన్నమాల రాంబాబు, తంగెలపల్లి తిరుపతయ్య, కామ వెంకటేశ్వర్లు, వల్లభనేని శ్రీను, బండి



వెంకటేశ్వర్లు కిషన్, జాటోత్ హీరాలాల్, అమరబోయిన తిరుపతయ్య, పేరసాని సందీప్, నవీన్, నిఖిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి....

**కామేపల్లి, మే 25, (ప్రభాతవార్త) :**
కామేపల్లి మండలం లాల్యతండా, మద్దులపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనులను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కూలీలు, మురావేస్త్రీలను సమస్యలను, సదుపాయాలను అడిగి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉపాధి పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు మంచినీళ్ళు , టెంట్, మెడికల్ కిట్లు లేవని అన్నారు. ఉపాధి పనికి కనీస వేతనంగా ప్రతిరోజు 272 ఇవ్వాలని, ఉపాధి కూలీలకు కూలిబంధు, కూలి భీమా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో వచ్చేనాటికి ఉపాధికి రూ. 14లక్షల కోట్లు బడ్జెట్‌లో రూ. 98వేల కోట్లు కేటాయిస్తే నేడు రూ. 40లక్షల కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టి కేవలం రూ. 63కోట్లకు తగ్గించి ఉపాధి కూలీలకు కూలి వడకుండా చేస్తున్నారని ఆయన విమర్శించారు. పనిలో 2పూటల పద్ధతి తెచ్చి ఫోటోలు అప్‌లోడ్ చేయాలనే విధానాన్ని అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనిముట్లకు త్రాగునీటికి ఇచ్చే పారితోషికంను రద్దు చేశారన్నారు. వాటిని తిరిగి పునరుద్దరి ంచాలని కోరారు. కూలీ బంధు, కూలీ భీమా పథకం తెచ్చి పేద కుటుంబాలకు నెలకు రూ. 10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాదావత్ శ్రీను, రైతు సంఘం నాయకులు గుండా వెంకటరెడ్డి, అడప రామనాథం, కుందూరి వెంకటరెడ్డి, కూలీ మేస్త్రీ నిమ్మల సైదులు, ధరావత్ రఘు, గుగులోతు రామ్‌చరణ్, రాంబాబు, రమేష్, శంకర్, బన్సీలాల్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గంజాయి మొక్కలను ధ్వంసం చేసిన ఎక్సైజ్ సిబ్బంది



**సత్తుపల్లి, మే 25,(ప్రభాతవార్త):**
బంతి పూల చెట్ల మధ్య పె రుగుతున్న గంజాయి మొక్కలను సమాచారం మేరకు ఎక్సైజ్ సిబ్బంది ద్వంసం చేసిన సంఘటన సత్తుపల్లి మండలం, చంద్రాయిపాలెంలో గురువారం జరిగింది. ఎక్సైజ్ సీఐ బి.రాంప్రసాద్ వివరాల మేరకు మండల పరిధిలోని చంద్రాయిపాలెం గ్రామానికి చెందిన ఎట్టగాని సుధ అనే మహిళ ఇంటి ఆవరణలో బంతి పూల చెట్ల మధ్య నాలుగు గంజాయి చిన్న మొక్కలను గుర్తించి పీకేసి ద్వంసం చేయడం జరిగిందని తెలిపారు. ఆమెను అదుపులోకి తీసకొని విచారించగా తాను పూల మొక్కలు పెంచగా, ఇవి వచ్చాయని ఈ మొక్కల గురించి తనకేమీ తెలియదని తెలిపిందని సీఐ తెలిపారు. ఆమెపై బైండవర్ కేసు నమోదు చేసి సత్తుపల్లి తహసీల్దార్ శ్రీనివాసరావు ఎదుట హాజరు పరచడం జరిగిందని సీఐ రాంప్రసాద్ తెలిపారు. ఈ దాడిలో ఎక్సైజ్ హెడ్‌కానిస్టేబుల్స్ కె. నాగరాజు, కె. విల్సన్ సురేష్, కానిస్టేబుల్ శ్రీనివాసరావు, వీరబాబు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**అశ్వారావుపేట రూరల్, మే 25 (ప్రభాతవార్త):**
గ్రామాల్లో జనసేన పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని నియోజకవర్గ కోఆర్డినేటర్ డేగల రామచంద్రరావు పిలుపు నిచ్చారు. గురువారం మండలంలోని వినాయకపురం గ్రామంలో నియోజకవర్గ స్థాయి పార్టీ సమావేశం నిర్వహించి ప్రచార పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకనుండి పూర్తి స్థాయిలో మండల, గ్రామ కమిటీలు వేసి పార్టీని పూర్తి స్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దామెర బాబి, వినోద్, కుమార స్వామి, పోషి, రామకృష్ణ, అశోక్ పాల్గొన్నారు.

## ఘనంగా విగ్రహ ప్రతిష్ట వేడుకలు

**కామేపల్లి, మే 25, (ప్రభాతవార్త) :**
కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో గురువారం నిర్వహించిన సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజారోహణ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు ఇల్లందు సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు మద్దినేని రమేష్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి,వ ఎంపీటీసీలు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ శంకర్‌నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, మండల మహిళా అధ్యక్షురాలు దారావత్ అనురాధ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, అంబడిపూడి వెంకటేశ్వర్లు, అంబడిపూడి శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులు దిండిగల శబరినాథ్, దొడ్డ వేణు, బత్తుల ఉపేందర్, బత్తుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలి

**కామేపల్లి, మే 25, (ప్రభాతవార్త) :**
రైతులు విత్తనాల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకుని నాణ్యమైనవే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ గురువారం కోరారు. అందుకు సంబంధించి రశీదులను s విధిగా సంబంధిత షాప్ నుండి పొందాలని అన్నారు. నాసిరకమైనవి కొనుగోలు చేసి నష్టపోవద్దని రైతులను కోరారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని కోరారు.




## ఇంటర్,ఎంసెట్ ఫలితాలలో లిటిల్‌ఫ్లవర్స్ విద్యార్థిని, విద్యార్థుల విజయభేరి

### -విద్యార్థులను అభినందించిన డైరెక్టర్‌లు మాగంటి ప్రసాద్‌బాబు, రమేష్‌బాబు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఎంసెట్ ఎంట్రన్స్ పరీక్ష ఫలితాలలో భద్రాచలం లిటిల్‌ఫ్లవర్స్ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు అద్భుతమైన ర్యాంకులు సాధించారు. ఎంపీసీ విభాగంలో పి.సాహిత్ 4128 ర్యాంకు సాధించి భద్రాచలం పట్టణంలోని అగ్రగామిగా నిలిచారు. బైపీసీ విభాగంలో బి.శర్వాణీ పావని 9080, ఎం.మేఘన 9071 ర్యాంకులను సాధించారు. వీరే కాకుండా 50మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు మంచి ర్యాంకులను సాధించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులను లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్‌లు మాగంటి ప్రసాద్, డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ మాగంటి రమేష్‌బాబు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఇంకా పై చదువులలో కూడా అత్యుత్తమ ర్యాంకులు సాధించి వారి తల్లిదండ్రులకు, భద్రాచలం పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల ప్రోద్భలం ఎల్లప్పుడు ఉంటుందని తెలియజేశారు.

## ఉపాధి హామీ కూలీలకు 15 రోజులకు ఒకసారి నగదు చెల్లించాలి

### -కనీస వేతన చట్టం ప్రకారం రోజుకు రూ.600లు కూలీ ఇవ్వాలి

### -సీపీయం నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు 15 రోజులకు ఒకసారి కూలీ డబ్బులు చెల్లించాలని కనీస వేతన చట్టం ప్రకారం ప్రతి రోజు కూలీ రూ.600లు ఇవ్వాలని సీపీయం పార్టీ నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సీపీయం పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులను చేస్తున్న దుమ్ముగూడెం మండలం నారాయణరావుపేట పంచాయతీ గంగావరం ఉపాధి హామీ పనులను గురువారం సందర్శించి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం గంగావరం గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలకు రెండు వారాల కూలీ డబ్బులు అందలేదని, ఈ సంవత్సరం మార్చి నుండి ఇప్పటి వరకు సుమారు 10 వారాలు కూలీ డబ్బులు ఉపాధి కూలీలు ఖాతాలలో జమ కాలేదని, వెంటనే వారి కూలీ డబ్బులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కారం పుల్లయ్య డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం జీ.ముత్యాలరావుతో ఫోన్‌లో మాట్లాడుతూ .. గంగవరం గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలకు గత సంవత్సరం పెండింగ్‌లో ఉన్న రెండు వారాల కూలీ డబ్బులు కూడా ఉపాధి హామీ కూలీలకు అందేలా చర్యలు చేపట్టాలని మాట్లాడారు. ఉపాధి హామీ కూలీ పనిదినాలు 100 రోజుల నుండి 200ల రోజులకు పెంచాలని, కనీస వేతన చట్టం ప్రకారం రోజుకు రూ.600లు కూలీ చెల్లించాలని, ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రదేశంలో మంచినీటి సౌకర్యం, నీడ కోసం టెండ్ల సౌకర్యం, మెడికల్ కిట్లు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సీపీయం పార్టీ సభ్యులు సరియం ప్రసాద్,నూపా అర్జున్, నూపా గంగరాజు, వెంకన్నబాబు, నూపా మంగమ్మ, పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

### -యువత క్రీడలు, విద్యలో రాణించాలి

### -డా.తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




యువత క్రీడల్లో రాణించాలని క్రీడలు స్నేహభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని, యువత క్రీడల్లో, విద్యలో రాణించాలని డా.తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని దబ్బనూతుల గ్రామంలో గత 20 రోజులుగా దబ్బనూతుల యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ .. ఏజెన్సీలోని యువతలో అత్యంత ప్రతిభ పాఠవాలు ఉన్నాయని, యువత క్రీడలు, విద్యలో రాణించాలని, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో విన్నర్‌గా గెలుపొందిన కొత్తపల్లి జట్టుకు రూ.25,116లు, రన్నర్స్‌గా నిలిచిన దబ్బనూతుల టీంకు రూ.15,116లు, మూడవ బహుమతి మారేడుబాక జట్టుకు రూ.5,116లు, నాలుగవ బహుమతి రూ. 3,116లను వారు చేతులమీదుగా అందించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి రూ.25,116లను, ట్రోఫీని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం చేశారు. రెండవ బహుమతి రూ.15,116లను, ట్రోఫీని డా.తెల్లం వెంకట్రావు ఆర్థిక సహాయం చేసినట్లు, మూడవ బహుమతి పిచోడి వెంకటేశ్వర్లు, నాలుగవ బహుమతి పిచోడి తిరుపతిరావులు ఇచ్చిన ఆర్థికసహాయంతో విజేతలకు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సోందె నాగమణి, దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్సం లక్ష్మీ, ఆదివాసీ నాయకుడు ముర్రం వీరభద్రం, తెల్లం హరికృష్ణ, రమేష్, సోందె చలపతి, గ్రామపెద్దలు సోందె వీరస్వామి, బాలరాజు, టోర్నమెంట్ నిర్వాహక కమిటీ సభ్యులు తోట రమేష్, సోందె రమేష్, పిచోడి రాజు, కట్టం వెంకటేష్, నారాయణ, సిద్ధు, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాగర్జన

### -జూన్ 4న జరిగే ప్రజాగర్జనను విజయవంతం చేయాలి

### -సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కల్లూరి వెంకటేశ్వర్లు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల సమస్యల పరిష్కారానికై జూన్ 4వ తేదీన జరిగే ప్రజాగర్జన బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేయాలని సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు కల్లూరివెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని లచ్చిగూడెం, రేగుంట గ్రామాలలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రైతులు, కార్మికులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ .. అనేక సంవత్సరాలుగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ప్రగళ్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేసి గిరిజన గ్రామాలైన లచ్చిగూడెం మీదుగా కొత్తపల్లి, చెరుపల్లి వరకు సాగునీరు అందించాలని మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని, దళిత బంధు పథకాన్ని దళితులందరికి వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని తదితర డిమాండ్‌లతో ప్రజా గర్జన సభ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సభకు భారీగా ప్రజలు హాజరు అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ జిల్లా సమితి సభ్యుడు నోముల రామిరెడ్డి, బల్లా సాయికుమార్, పెనుబల్లి లక్ష్మీబాయి, పెనుబల్లి రమేష్, పాయం రాజు, పాయం రామచిట్టి, బాలకృష్ణ, రామారావు, ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాల ఎంపీటీసీ మాతృమూర్తి చిత్రపటానికి నివాళులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల ఎంపీటీసీ తెల్లం భీమరాజు మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గోవిందాపురం గ్రామంలోని ఎంపీటీసీ భీమరాజు మాతృమూర్తి దశదిన కర్మలకు హాజరైన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, తునికి కామేశ్వరరావు, కణితి లక్ష్మణ్, మడకం భూపతి, కొత్త మల్లేశ్వరరావు, జిలకర్ర గంగరాజు, కొప్పుల సాగర్, తంతరపల్లి వెంకటేశ్వర్లు, జంగిటి రాము, పొడుతూరి నాగరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కేవీ ఫౌండేషన్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు

### కొత్తపల్లి క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతుల ప్రధానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట దేవదానం చేతులమీదుగా బహుమతుల ప్రధానం దుమ్ముగూడెం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో కే.వీ.ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 20 రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు గురువారం ముగిసాయి. ఈ టోర్నమెంట్‌లోని విజేతలకు భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట దేవదానం, దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మీ చేతులమీదుగా బహుమతుల ప్రధానం జరిగింది. కొత్తపల్లిలో జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కోట దేవదానం పాల్గొని మాట్లాడుతూ .. కేవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులకై ఆర్థిక సహాయం అందించిన ఇంజనీర్ కొర్సా వెంకటేశ్వర్లును ఆయన అభినందించి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కొత్తూరు వర్సెస్ కొత్తపల్లి టీంలు తలపడగా కొత్తపల్లి టీం విజయం సాధించి మొదటి స్థానం పొందగా విన్నర్ టీంకు రూ.30వేల షీల్డ్‌ను అందించారు. రన్నర్ అప్‌గా నిలిచిన కొత్తూరు టీంకు రూ.20వేల నగదు, షీల్డ్‌ను ఆయా టీంలకు అందించారు. ఏజెన్సీలోని యువతల్లో ప్రతిభ ఉందని ఇటువంటి టోర్నమెంట్ పోటీలు నిర్వహించడం వల్ల క్రీడాకారుల ప్రతిభ వెలుగులోకి వస్తుందని ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోట దేవదానం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ రాష్ట్ర నాయకుడు కొమురం నాగయ్య, రేసు వెంకటేశ్వర్లు, గుమ్మడి పాపారావు, రేసు లక్ష్మయ్య, కల్లూరి ప్రసాద్, రమణబాబు, ఏఎస్పీనాయకుడు తెల్లం నర్సింహారావు, మల్లుదొర, కణితి మధు, నిర్వహణ కమిటీ సభ్యుడు ఏఎస్పీ మండల గౌరవ అధ్యక్షుడు రేసు ఆదినారాయణమూర్తి వీరభద్రం, వర్సా ముద్దరాజు, కొత్తపల్లి సర్పంచ్ గుండు వెంకటేష్, ఉపసర్పంచ్ కొర్సా రామచంద్రయ్య, పలువురు గ్రామపెద్దలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'మధిర' ప్రాంతాల్లోని రైల్వేపెండింగ్ పనులు పూర్తిచేయాలి

### -'దిశ' కమిటి సమావేశంలో 'లింగాల'

మధిర,మే25ప్రభాతవార్త



మధిర నియోజకవర్గం పరిధిలోని రైల్వేకారిడార్‌లో నెలకొన్న రైల్వే సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ అధికారులను కోరారు. గురువారం ఖమ్మంలోని నూతన కలెక్టరేట్ భవనంలో ఖమ్మం ఎంపి, బిఆర్ఎస్ పార్లమెంటరీ పక్షనేత నామానాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన 'దిశ' కమిటి సమావేశంలో పాల్గొన్న లింగాలకమల్‌రాజ్ మధిర నియోజకవర్గం పరిధిలోని రైల్వేశాఖ పరిధిలోని అంశాలను ప్రస్తావించారు. ఖమ్మం నుండి ఎర్రుపాలెం వరకు దక్షిణమధ్యరైల్వే కారిడార్ ఉన్నదని, దీని పరిధిలో రైల్వేస్టేషన్లలో నెలకొన్న సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా స్పందన లేకుండా పోయిందన్నారు. ప్రధానంగా మధిర స్టేషన్‌లో గతంలో నిలిపి ప్రయాణీకుల సౌకర్యార్ధం నడిచిన పలు రైళ్ళకు సంబందించి హాల్టింగ్‌లను నిలుపుదల చేయడం వలన దూరప్రాంతాల నుండి చేరుకునే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అలాగే రైల్వే గేట్‌ల వద్ద ఆర్‌యుబిల నిర్మాణాల పనులు,అప్రోచ్‌రోడ్‌ల నిర్మాణాలతో పాటు మధిర పట్టణంలో పెండింగ్‌లో ఉన్న రైల్వేఅండర్‌బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలని కోరారు. ప్రస్తుతం మధిరలో ఉన్న కాజ్‌వే శిధిలావస్థకు చేరుకున్నదని, పట్టణంలోని రెండుప్రాంతాలను కలిపేందుకు ఉన్న ఈకాజ్‌వే నుండి ద్విచక్రవాహనాల రాకపోకలు కూడా ఇబ్బందిగా మారాయని తెలిపారు. వీటిపై రైల్వేశాఖ అధికారులు స్పందించాలని ఎంపి నామా కోరడంతో త్వరలోనే ఈసమస్యలపై చర్యలు తీసుకుంటామని, మధిర పట్టణంలో రైల్వే అండర్‌బ్రిడ్జి సమస్యను పరిష్కరిస్తామని రైల్వే అధికారులు పేర్కొన్నారు.

# ఎస్సీ,ఎస్టీల కు ఉపయోగపడని సబ్‌ప్లాన్ నిధులు

### -హాత్‌సేహాత్‌జోడో లో కాంగ్రెస్ నాయకులు

మధిర,మే25ప్రభాతవార్త



రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి చేసింది శూన్యమని, సబ్‌ప్లాన్ నిధులను బడ్జెట్‌లో కేటాయింపులే తప్ప వాటిని ఆవర్గాల అభ్యున్నతికి వినియోగించింది లేదని కాంగ్రెస్‌నాయకులు విమర్శించారు. హాత్‌సేహాత్ జోడో ప్రచారంలో బాగంగా మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో గురువారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్‌పార్టీ అగ్రనాయకుడు రాహూల్‌గాంధి సందేశ పత్రాలను పంపిణీచేసారు. ఈసందర్భంగా మండల కమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం బడ్జెట్‌లో దళిత,గిరిజనుల అభ్యున్నతికి భారీగా నిధులు కేటాయింపులు చేస్తున్నట్లు చెపుతున్నా, ఆనిధులను వారికోసం ఖర్చుచేయకుండా దారిమళ్ళిస్తూ సబ్‌ప్లాన్‌కు తూట్లు పొడుస్తున్నదన్నారు. బిఆర్ఎస్ అధికారం చేపట్టిననాటి నుండి నేటివరకు రూ.1.07,319 కోట్లు కేటాయించిన ప్రభుత్వం వీటిలో సగంకూడా ఖర్చుచేయలేదని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ,ఎస్టీల అభ్యున్నతికి చట్టంచేసి అమలుచేసిన సబ్‌ప్లాన్‌ను అమలుచేయకుండా సిఎం కెసిఆర్ ఆవర్గాలపట్ల కపటప్రేమను నటిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే సబ్‌ప్లాన్‌తో పాటు పేదవర్గాలకు, రైతులకు, యువతకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా పాలనసాగిస్తామన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు చావావేణు, ముఖ్యనాయకులు అయిలూరి సత్యనారాయణరెడ్డి, అద్దంకిరవికుమార్, బుచ్చిరామయ్య, చక్రి, త్యాగంసుధాకర్‌రెడ్డి, దర్శికృష్ణ, భూక్యరాంబాబు,విష్ణువర్ధన్‌రెడ్డి, శీలంనాగిరెడ్డి, బూడిదరామకృష్ణ,ఏసురత్నం,షేక్‌మహేష్ తదితరులున్నారు.

# మండలంలో విస్తృతంగా జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల

ఎర్రుపాలెం, ప్రభాతవార్త :





ఎర్రుపాలెం మండలంలో విస్తృతంగా జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు పర్యటించారు. మొదటగా ఎర్రుపాలెం మండల కేంద్రంలో కోట సతీష్ ఇటీవల మరణించగా వారికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో వారికి బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన రూ.2లక్షల చెక్కును వారి సతీమణి(నామిని) కోట కవితకి, కుటుంబ సభ్యులకు నేరుగా స్థానిక, మండల ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు అందజేశారు. అనంతరం రేమిడిచర్ల గ్రామంలో జరుగుతున్నటువంటి బండి దానియేలు కుమార్తె ప్రధానం కార్యక్రమానికి హాజరై కాబోయే నూతన వధువును ఆశీర్వదించారు. అనంతరం దర్శి వెంకటేశ్వరరావు కుమార్తె వివాహం బుధవారం జరగగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఎర్రుపాలెం మండల కేంద్రంలో మీనోలు గ్రామానికి చెందిన కుడుములు



మధుసూదన్‌రెడ్డి శుభమస్తు కళ్యాణ మండపంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మదర్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంపి సాంబశివరావు, ఎంపిటీసీలు మండలల మహిళా అధ్యక్షురాలు పులి శిరీష, సొసైటీ అధ్యక్షులు హనుమాన్, సాంబశివరావు, కుడుములు మధుసూదన్‌రెడ్డి, శీలం అంకిరెడ్డి, రైసా మండల కన్వీనర్ పుల్లారెడ్డి, యువజన అధ్యక్షులు కొండిపాటి



సాంబశివరావు, సర్పంచులు చెన్నం రాజు, పురుషోత్తం రాజు, ఎర్రమల భాస్కర్‌రెడ్డి, దేవరకొండ రవి, కత్తి రవి, భూడిగల్లి ప్రకాష్, బాలాజీ బత్తుల పుల్లారావు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరైయ్యారు.

# మెస్ చార్జీలు విడుదల చేయాలి

దేవరకొండ,25మే,ప్రభాతవార్త:

ఎస్సీ,ఎస్టీ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ కార్యకర్తల సమావేశంలో ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత విద్యా సంవత్సరం గిరిజన సంక్షేమ వసతి గృహాలలో ఉండే పేద మధ్యతరగతి విద్యార్థుల మెస్ చార్జీలు గత సంవత్సరం సెప్టెంబర్ నుండి ఇప్పటివరకు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.




# పంచాయతీల్లోనే ధృవీకరణపత్రాలు



మధిర,మే25ప్రభాతవార్త

జనన,మరణ,వివాహ ధృవీకరణపత్రాలను గ్రామపంచాయితీలలో అందచేయడం జరుగుతుందని,ఇందుకు ప్రభుత్వం అన్నిరకాల చర్యలు చేపట్టిందని ఎంపిడివో సిలార్‌సాహేబ్ తెలిపారు. ఇటీవలి వివాహం జరిగిన జంటలకు సంబందించిన వివాహధృవీకరణపత్రానికి దరకాస్తు చేసుకున్న వారికి మండల పరిధిలోని నక్కలగరుబు పంచాయితీలో పంచాయితీ కార్యదర్శి హేమలత ధృవీకరణపత్రాన్ని గురువారం అందచేసారు. ప్రతి గ్రామంలోని పంచాయితీలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో కోరారు.

# వేములపల్లి మండల సమస్యలు పరిష్కరించాలి



వేములపల్లి, మే 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలో నూతన గ్రామపంచాయితీ భవనం ప్రారంభించడానికి విచ్చేయుచున్న రాష్ట్రమంత్రులు మండలంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలకేంద్రంలో అద్దంకి-నార్కెట్‌పల్లి రోడ్డుపై సర్వీసు ఏర్పాటు చేయాలని, ఎన్ఎస్‌పి క్యాంపు సమీపంలో ప్రమాదాలను అరికట్టేందుకు బ్రిడ్జి నిర్మించాలని మండలంలోని మొల్కపట్నం గ్రామంలో 2018లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. శెట్టిపాలెం-భీమారం పనులు చేపట్టి 8ఏళ్ల గడిచినా ఇప్పటికే పూర్తిచేయలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. సల్కునూరు నుంచి బొమ్మకల్ ఎక్స్‌రోడ్డు వయా మంగాపురం రోడ్డు విస్తరణ సల్కునూరు నుంచి తోపుచర్ల కంకరరోడ్లను మెటల్ రోడ్డుగా చేస్తానన్న ఎంఎల్ఎ మాటలు నీటి మూటలుగా మిగిలి పోయయన్నారు. మండలంలో 3 ఎస్‌సి కమ్యూనిటీ హాళ్లనిర్మాణాల వాగ్దానం నెరవేర్చలేని అధికార పార్టీ ప్రచార ఆర్భాటాలు తప్ప ప్రజలకు ఒరిగిందేమి లేదని ఆరోపించారు. ఈసమావేశంలో మాజీ వైస్ ఎంపిపి రావు ఎల్లారెడ్డి, శెట్టిపాలెం ఎంపిటిసి పల్లా వీరయ్య, మాజీ సర్పంచ్ రేగట్టె రవీందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, ఎస్‌సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గంజి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు పుట్టల పెద్దవెంకన్న, పల్లా వెంకటయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు పల్లా అశోక్, మాతంగి చంటి, ధైద గిరి, పుట్టలయాదగిరి, షేక్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# దోలి మృతి బాధాకరం


దేవరకొండ,25మే,ప్రభాతవార్త:

దేవరకొండ మండలం పాత్లవత్ తండాకు చెందిన పాత్లవత్ దోలి మృతి బాధాకరం అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం పాత్లవత్ తండాలో ఆమె మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, మాజి పిఏసిఎస్ ఛైర్మన్ నాగవరం ప్రభాకర్‌రావు, జెల్ల రేణు గౌడ్, పాత్లవత్ దాస్రు నాయక్, నూతనగంటి గోపాల్ ,తదితరులు ఉన్నారు.




# పేదింటి ఆడపిల్లలకు అండగా నిలిచేందుకు కల్యాణలక్ష్మీ పథకం

**- చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



*పాల్వంచ, మే 25 - ప్రభాతవార్త:* పాత పాల్వంచలోని ఎమ్మెల్యే నివాసంలో పాల్వంచ మండలంలోని 33 మంది లబ్దిదారులకు సుమారు రూ.33,08,828 విలువ చేసే కల్యాణలక్ష్మీ చెక్కులను స్వయంగా తన చేతుల మీదుగా పంపిణీ చేశారు కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదింటి ఆడపడుచులకు మేనమామ సీఎం కేసీఆర్ అని, తెలంగాణలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి రోల్‌మోడల్ అని, ప్రజలకు నిత్యం సేవ చేయడమే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మంతపురి రాజుగౌడ్, ఎస్వీఆర్కే ఆచార్యులు పాల్గొన్నారు.

## జేబీసీసీఐపై అంశాలపై ప్రత్యేక సమావేశం

*కొత్తగూడెం టౌన్, మే 25 - ప్రభాతవార్త:*



బీఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి, ఇంచార్జి కోల్‌సెక్రటరీ అమృత్‌లాల్ మీనాతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. జేబీసీసీఐ 11వ వేతన సవరణ పూర్తి చేయడంలో అందించినటువంటి సహాయ సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జూన్ నెల నుంచి ఈ జీతభత్యాలు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దానికి కోల్ సెక్రటరీ సానుకూలంగా స్పందించారు. సీఎంపీఎఫ్‌లో ఆన్‌లైన్ డేటా ఎంటర్ చేయడానికి ఉదాసీన వైఖరితో జరుగుతుందని, కావున వెనువెంటనే ఆన్‌లైన్‌లో డేటా ఎంటర్ చేసి కార్మికులకు పారదర్శకంగా అకౌంట్ డిటేయిల్స్ తెలియజేయాలని, ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కోల్ సెక్రటరీ సానుకూలంగా స్పందిస్తూ వెంటనే కోలిండియా సీఎండీ ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా గర్జన్ బాహాల్ ఎంసీఎల్‌లో యాక్సిడెంట్‌పై తగిన చర్యలు త్వరగా తీసుకొని కార్మికులకు భరోసా కల్పించాలని కోరారు.

## మహిళా అభివృద్ధి బీఎస్పీతోనే సాధ్యం

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రాకామేష్**

*కొత్తగూడెం, మే 25 - ప్రభాతవార్త:*



ప్రజాస్వామ్య బద్దంగా జరిగే ప్రతీ ఎన్నికల్లో మహిళలు నిర్ణయాత్మక శక్తిగా వ్యవహరిస్తారని, మహిళా అభివృద్ధి బీఎస్పీతోనే సాధ్యమని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రాకామేష్ అన్నారు. గురువారం స్థానిక ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ హాల్‌లో జరిగిన బీఎస్పీ మహిళా విభాగం కార్యకర్తల సమావేశంలో ఆయన అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలిగా కేతిని కుమారిని నియమించారు. ఆమెకు నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ బండి రమణి, కోలా మల్లికా, నాగుల రవికుమార్, మాలోత్ వీరు నాయక్, కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, ఎర్రంశెట్టి రాజేశ్వరి, మాలోత్ భానుమతి, గుంజ సరోజ పాల్గొన్నారు.

## గోసంరక్షణ వితరణ

*పాల్వంచ టౌన్, మే 25 - ప్రభాతవార్త:* పాల్వంచలోని గో సంరక్షణ సమితికి గెల్లా శ్రీనివాస్, విమల దంపతులు, చంద్రశేఖర్, యశ్వంత్‌లు రూ.10,500 విలువ చేసే 10 బస్తాల మినపపొట్టును వితరణగా అందించారు. గోమాతల సంపూర్ణ అనుగ్రహ ఆశీస్సుల కోసం ఎల్లవేళలా పరితపిస్తు ఉండాలని, ప్రతీ ఒక్కరూ గోవుల సంరక్షణ కోసం ఎంతోకొంత సాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోసంరక్షకులు ఆంజనేయశర్మ పాల్గొన్నారు.



## పూసుగూడెం పంచాయతీలో హాత్ సే హాత్ జూడో యాత్ర

**పలుగు పట్టి పనులు చేసిన సున్నం నాగమణి**

*ములకలపల్లి, మే 25 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని పూసుగూడెం పంచాయతీలో టీపీసీసీ మెంబర్, జడ్పీటీసీ సున్నం నాగమణి కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం హాత్ సే హాత్ జూడో యాత్రలో పాల్గొన్నారు. సర్పంచ్ విజయ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్, మండల మైనార్టీ అధ్యక్షులు ఎండి.అంజుమ్, మాజీ సర్పంచ్ సున్నం రాజేశ్వరరావు, తులసీరామ్, యూత్ నాయకులు శ్రీరామ్, నాగరాజు, ఊకే అశోక్‌లు యాత్రలో పాల్గొని గ్రామంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ అని, పేదలకు ఇచ్చేది తెచ్చేది ఏదైనా కాంగ్రెస్ అని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వారితో పాటు పలుగు, పార పట్టి ఆమె కూలీ పనులు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఖాదర్‌బాబా, కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధికూలీలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ**

*కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 25 - ప్రభాతవార్త:*



రాబోయే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కలెక్టర్ అనుదీప్ ఆదేశానుసారం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశాన్ని పారిశుధ్యంలో అగ్రభాగాన నిలిపేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆర్ఆర్ఆర్ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కమిషనర్ రఘుల అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అనంతరం మేరీ లైఫ్ ప్రతిజ్ఞను రీసోర్స్ పర్సన్స్, శానిటేషన్ సిబ్బందితో నిర్వహించారు. ప్రతీ ఇంట్లో పనికి, ఉపయోగించని వస్తువులను ఆర్ఆర్ఆర్‌లో భాగంగా ఏర్పాటు చేసిన వార్డుల్లో ఉన్న సెంటర్ల ద్వారా సేకరించి వాటిలో వాడుకోగలిగిన వస్తువులను అవసరం ఉన్న ఇతర ప్రజలకు అందజేయాలని, మిగిలిన వాటిని రీసైక్లింగ్‌పరిశ్రమకు తరలించాలని తెలియజేశారు. మున్సిపాలిటీ పారిశుధ్య విభాగంలో అగ్రభాగాన నిలపడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. డీఎంసీ రాజేష్, టీఎంసీలు నాగయ్య, వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అశోక్ చౌహాన్, వీరభద్రాచారి, సీవోలు సరిత, శాంతకుమార్, మౌలానా, ఆర్పీలు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం

*కొత్తగూడెం, మే 25 - ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం కొత్తగూడెం క్లబ్‌లో జరిగింది. జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ, జిల్లా ఇంచార్జి రాకేష్‌రెడ్డిలు హాజరయ్యారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు కేసీఆర్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రెండు లక్షల పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే వాటిని భర్తీ చేయకుండా కొత్త నోటిఫికేసన్లు ఇవ్వకుండా కాలయాపన చేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వం చేతకాని తనం వల్ల ప్రశ్నాపత్రం లీకేజీ అయిందని చెప్పి క్యాన్సిల్ చేయడం తీవ్ర నిరాశకు గురి చేసిందని, బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తున్నారని, ఇందులో భాగంగా ఈ నెల 27న ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్రంగా ఖమ్మంలో సాయంత్రం 4 గంటలకు నిరుద్యోగ మార్చ్ ఉంటుందని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి ప్రభాకర్‌రెడినడ, అబ్బయ్య, శ్రీనివాస్‌కుమార్, సీతారాం నాయక్, ఏనుగుల వెంకట్‌రెడ్డి, ముసుగు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లాలోని రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## కంటివెలుగు ప్రారంభించిన చైర్‌పర్సన్ సీతాలక్ష్మీ

*కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 25 - ప్రభాతవార్త:* మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో కౌన్సిలర్ అఫ్జల్ ఉన్నిసా బేగం ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమం వైభవంగా నిర్వహిస్తున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ గురువారం ఈ శిబిరాన్ని సందర్శించి ప్రారంభించారు. మానవుని దేహంలో ముఖ్యమైన భాగం కన్ను అని, అటువంటి కన్ను లునిదే జీవితం శూన్యమని అన్నారు. అందుకే ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని చెప్పారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, రజాక్, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# కార్పోరేట్ శాలరీ అకౌంట్‌గా మార్చుకోండి

**- రూ.40 నుంచి రూ.55 లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని పొందండి**

**- సమీక్షా సమావేశంలో పర్సనల్ జీఎంలు**

*కొత్తగూడెం, మే 25 - ప్రభాతవార్త:*

బ్యాంకు అకౌంట్లను సింగరేణి కార్మికులు, ఉద్యోగులు కార్పోరేట్ శాలరీ అకౌంట్‌గా మార్చుకోవాలని, దీనివల్ల రూ.40 నుంచి రూ.55 లక్షల వరకు ఉచిత ప్రమాదబీమా సౌకర్యం పొందవచ్చని సింగరేణి పర్సనల్ జీఎంలు అన్నారు. సింగరేణి ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం జాతీయ బ్యాంకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులతో కార్పోరేట్ శాలరీ అకౌంట్, ప్రమాబీమా స్కీంపై జీఎంలు బసవయ్య, కుమార్‌రెడ్డి, జీఎం ఫైనాన్స్ సుబ్బారావులతో సమీక్షించారు. యూనియన్ బ్యాంకు జీఎంలు హరేకృష్ణ దాస్, పి.కృష్ణన్‌లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణిలో కార్మికులు, అధికారులుందరూ తమ బ్యాంకు అకౌంట్లను కార్పోరేట్ శాలరీ అకౌంట్‌గా మార్చుకోవాలని అన్నారు. దీని వల్ల రూ.40 లక్షల నుంచి రూ.55 లక్షల ప్రమాద బీమా స్కీం ప్రయోజనాలు పొందవచ్చని, ఈ స్కీం కోసం ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని వివరించారు. అధనంగా రూ.30 లక్షల బీమా పొందడానికి సంవత్సరానికి రూ.313 చెలిలనంచాల్సి ఉంటుందని, తద్వారా మొత్తం (రూ.55+30) రూ. 85 లక్షల బీమా సౌకర్యం పొందవచ్చని అన్నారు. అనంతరం జీఎం పర్సనల్‌లు మాట్లాడుతూ... సింగరేణి సంస్థ తమ వద్ద



పనిచేసే కార్మికులకు, అధికారులకు నెలవారీ జీతాలు ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తదితర బ్యాంకుల ద్వారా చెల్లిస్తోందని, సింగరేణి వ్యాప్తంగా దాదాపు 43 వేల మంది ఉద్యోగులు వారి సేవింగ్స్ బ్యాంకు అకౌంట్ల ద్వారా ఈ చెల్లింపులు జరుగుతున్నాయన్నారు. బ్యాంకు ఖాతాలు ఉన్న అధికారులకు, కార్మికులకు మరింత లబ్ది చేకూర్చాలన్న ఉద్దేశంతో బ్యాంకుల ఉన్నతస్థాయి అధికారులతో తాము చర్చించి ఉచితంగా ప్రమాదబీమా స్కీంను అమలు కోసం ఒప్పించడం జరిగిందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఏజీఎం పర్సనల్‌లు కవితా నాయుడు, డీజీఎం పర్సనల్‌లు కే.శ్రీనివాసరావు, జీవీ కిరణ్‌కుమార్, డీజీఎం కొమరయ్య, ఫైనాన్స్ మేనేజర్ రాజేశ్వరరావు, ఎస్‌వీ రావు, ముకుంద సత్యనారాయణ, శివకుమార్, బ్యాంకు రీజినల్ హెడ్ హనుమంతరెడినడ, చీఫ్ మేనేజర్ అమిత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో ప్రచార జీపుజాతా ప్రారంభం

*కొత్తగూడెం టౌన్, మే 25 - ప్రభాతవార్త:*



ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జూన్ 4న ప్రకాశం స్టేడియంలో జరిగే ప్రజాగర్జన సభ విజయవంతం కోసం గ్రామాలు, బస్తీల్లో విస్తృత ప్రచారం కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా కోరారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ప్రజాగర్జన ప్రచార జీపు జాతాను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశ సమగ్రత, సమైక్త, లౌకిక వ్యవస్థల పరిరక్షణే ధ్యేయంగా అధిక ధరలు నియంత్రించాలని, జనం సమస్యలే ఎజెండాగా దేశ సంపదను కార్పోరేట్ల నుంచి కాపాడుకునే లక్ష్యంతో సీపీఐ నిర్విరామంగా పోరాడుతోందని అన్నారు. ఈ బహిరంగ సభకు సీపీఐ జాతీయ కార్యదర్శి డి. రాజా, జాతీయ కార్యదర్శులు నారాయణ, అజీజ్‌పాషా, కూనంనేని సాంబశివరావు, చాడా వెంకటరెడ్డి, ప్రజా కళాకారులు గోరేటి వెంకన్న, వందేమాతరం శ్రీనివాస్‌లతో పాటు జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాస్‌రెడినడ, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, రత్నకుమారి, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, నాగయ్యలు పాల్గొన్నారు.

## చింతవర్రెను సందర్శించిన డీఎంహెచ్‌వో

*లక్ష్మీదేవిపల్లి, మే 25 - ప్రభాతవార్త:*

మండలంలోని చింతవర్రె గ్రామాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ శిరీష, జిల్లాఉప ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుకృత, జిల్లా మాతాశిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ చైతన్యలు గురువారం సందర్శించారు. గత నాలుగు రోజులుగా జ్వరాలు వస్తున్న కారణంగా రేగళ్ల డాక్టర్ స్వప్నను అడిగి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జ్వరాలు అదుపులో ఉన్నాయని, ఇంకా రెండు రోజులు గ్రామంలో ఇంటింటి సర్వే, ఆరోగ్య శిబిరం నిర్వహించాలని సూచించారు. ఈ కారర్యక్రమంలో సబ్ యూనియన్ అధికారి హరికృష్ణ, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ చైతన్య, పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు, సిస్టర్లు పాల్గొన్నారు.



## 11వ వేతన సవరణ ఒప్పందం చారిత్రాత్మకం

**- బీఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్**

*కొత్తగూడెం, మే 25 - ప్రభాతవార్త:*



11వ వేతన సవరణ ఒప్పందం చారిత్రాత్మకం అని, సమ్మె లేకుండా ఉత్పత్తికి ఆటంకం జరగకుండా సాధించిన ఘనత అని ఏబీకేఎంఎస్ బీఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్ అన్నారు. సెంట్రల్ వర్క్‌షాప్, ప్రధాన ఆస్పత్రిలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ఒప్పందంలో చారిత్రాత్మక మైందని, ఎందుకు అనగా కొన్ని జాతీయ కార్మిక సంఘాలు 11వ వేతన ఒప్పందం రాదని విపరీతంగా దుష్ప్రచారం చేశాయని, వాటిని తిప్పికొడతూ జాతీయ బీఎంఎస్ నాయకులు బొగ్గు పరిశ్రమల ఇంచార్జి లక్ష్మారెడ్డి నాయకత్వంలో 58 రోజులు ముందుగా జేబీసీసీఐ కమిటీని ఏర్పాటు చేసుకోడం జరిగిందని, సీఐఎల్, సింగరేణి యాజమాన్యం అనేక సందర్భాల్లో ఉదాసీనత వైఖరి అవలంభించాయని అన్నారు. ఓపికతో దీన్ని సాధించుకన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్, ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రావు, మొగిలిపాక రవి, ఊట్ల గణేష్, ఎం.శ్రీనివాస్, అల్లి ప్రకాష్, హన్మంతు, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, కృపాచలం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్‌లో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం

*పాల్వంచ కేటీపీఎస్, మే 25 - ప్రభాతవార్త:*



అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాల్వంచలోని కేటీపీఎస్ 5,6 దశల కర్మాగారం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం కొత్తగూడెం వారి సూచనల మేకు కేటీపీఎస్ కాంప్లెక్స్ ఎన్విరాన్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రరమంలో సీఈ ఎం. ప్రభాకర్‌రావు పాల్గొని మొక్కలు నాటి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ శపదంతో అందరూ మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ వెంకటేష్, లింగయ్య, ఎస్ఈలు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, జీవీ ధర్మారావు, పి.కృష్ణ, మోక్షవీర్‌లు పాల్గొన్నారు.




## ఉపాధి కూలీలకు ఇంటి వద్ద, పనిచేసే చోటే వేతనం తీసుకునే ఛాన్స్

**- ఖమ్మం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ రవికుమార్ పిలుపు**

*కొత్తగూడెం, మే 25 - ప్రభాతవార్త:*



తమ వేతనాలు తీసుకునేందుకు నానా ఇబ్బందులు పడే మహాత్మాగాంధీ ఉపాధి హామీ కూలీలకు తెలంగాణ తపాలా శాఖా గుడ్‌న్యూస్ చెప్పింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఉండే ఉపాధి హామీ కూలీలకు బ్యాంకు ఖాతాలు లేకపోవడంతో వేతనాలు తీసుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపద్యంలో తపాలా శాఖ వారి ఇక్కట్లను తొలగించేందుకు నడుం బిగించింది. ఇంటి వద్ద పనిచేసే చోటనే వేతనాలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఖమ్మం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ రవికుమార్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. పోస్టల్ అకౌంట్లు కలిగిన వారికి నేరుగా వారి ఇంటి వద్దకు, లేదా పని ప్రదేశాల్లో నగదును అందించడం జరుగుతుందని చెప్పారు.

## స్వేరోస్ విక్టరీ డే వేడుకలు

*పాల్వంచ, మే 25 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణంలోని స్వేరోస్ ఆధ్వర్యంలో గురువారం విక్టరీ డే వేడుకలు నిర్వహించారు. విక్టరీ డే అనగా స్వేరోస్ అయిన పూర్ణ, ఆనంద్‌లు ఎవరెస్ట్ ఎక్కిన రోజు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో జెండా ఎగురవేశారు. అక్షరం, ఆర్థికం, ఆరోగ్యమే ప్రధాన ఎజెండాగా తీసుకొని స్వేరోస్ నెట్‌వర్క్‌ని గల్లీగల్లీకి తీసుకొని పేదల జీవితంలో వెలుగులు నింపడే స్వేరోస్ ప్రధాన లక్ష్యమన్నారు. చిలకబత్తిని వీరయ్య, తాళ్లూరి తిరున హరిబాబు, జీవీ రావు, లోకేష్, నాగేంద్రబాబు, తేజ పాల్గొన్నారు.

## పరారీలో ఉన్న నింధితుడి అరెస్టు

*చుంచుపల్లి, మే 25 - ప్రభాతవార్త:*

చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెలలో ఒక భూ వివాదంలో ఫిర్యాదుదారురాలు గుగులోత్ తారాబాయి తనయుడు సందీప్‌ని కర్రతో తీవ్రంగా గాయపర్చినందుకు గాను సర్వారం ఎంపీటీసీ బానోత్ విజయ్‌పై కేసు నమోదైంది. ఈ కేసులో పరారీలో ఉన్న నింధితుడు విజయ్‌ను చుంచుపల్లి పోలీసులు వరంగల్‌లో అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. బానోత్ విజయ్ గతంలో కూడా కొన్ని కేసులు నమోదు కావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అతనిపై రౌడీషీట్ కూడా ఓపెన్ చేసినట్లు ఎస్సై సుమన్ తెలిపారు.



# ఎంసెట్ ఫలితాలలో 98వ ర్యాంక్‌తో న్యూవిజన్ అగ్రస్థానం

ఖమ్మం విద్యా విభాగం, మే 25, (ప్రభాతవార్త):

ఇంజనీరింగ్ మరియు అగ్రి కల్చర్ కోర్సులలో ప్రవేశం కోసం 2023 విద్యా సంవత్సరానికి ప్రవేశ పెట్టిన పోటీ పరీక్షలలో నగరంలోని న్యూవిజన్ జూనియర్ కళాశాల ప్రభంజనాన్ని సృష్టించిందని కళాశాల చైర్మన్ సీహెచ్ జికె. రాంప్రసాద్ తెలిపారు. గురువారం వెలువడిన ఎంసెట్ ఫలితాలలో న్యూవిజన్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో 98, 120, 129, 174,196, 249, 337, 364,386,387,396,436,437 మార్కులతో ఉత్తమ ర్యాంకులతో జిల్లాలోనే నెంబర్ స్థాయిలో నిలవడమే కాక నెంబర్ కళాశాలగా న్యూవిజన్ కళాశాల నిలిచిందని అన్నారు. అగ్రి కల్చర్ విభాగంలో జి. నీరజ 98, ఎం. సుష్మశ్రీ 120, బి. ధనుష్ 129, బి రితిక్ 174, కె. భవ్య 196, వి. వెంకట సాత్విక్ 249, డి. సాయి శ్రీరామ్ 337, కె. యశ్వంత్ 364, పి. వరుణ్ 386, పి. రాహుల్ 387, కె. హర్షిత శ్రీ 396, టి. జస్మిత 436, పివి. చాణిక్య 437, శోభతాంజలి 551, మరో 17 మంది విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఇంజనీరింగ్ విభాగం నుండి 450 మంది, అగ్రికల్చర్ విభాగం నుంచి 80 మంది హాజరు కాగ వారిలో 10000 లోపు 210 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల చైర్మన్ సీహెచ్ జికె. రాంప్రసాద్, కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు.



# సానికొమ్ముకు సముచిత స్థానం

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):

శ్రమజీవుల హక్కుల సాధనకై సమర శంఖం పూరించి శ్రామిక శక్తి సత్తా చాటిన అలుపెరుగని శ్రామికుడు శ్రమ శక్తి అవార్డు గ్రహీత, సానికొమ్ము శంకర్‌రెడ్డికి సముచిత స్థానం లభించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న విడుదల చేసిన జీఓ, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి కమిటీలో రాష్ట్ర వేజ్ బోర్డు కమిటీ సభ్యుడిగా సానికొమ్ము నియామకంపై సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ నుంచి శంకర్‌రెడ్డి నియామకంపై ఉత్తర్వులు అందాయి. కాగా శంకర్ రెడ్డి ప్రస్తుతం ఐటీసీ, శ్రామిక శక్తి ఎంప్లాయిస్ అండ్ బదిలీస్ యూనియన్ అధ్యక్షులుగా, బిఆర్‌టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతూ తనదైన శైలిలో శ్రామిక సేవకే అంకితం అయ్యారు. తన పనితనాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం సముచిత స్థానాన్ని కల్పించే విధంగా ప్రస్తుతం రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యుడిగా ఎంపిక చేసింది. శ్రామిక శక్తి పక్షాన నిలిచి వారి కష్టాలను కడతేర్చేందుకు అహర్నిశలు కృషి చేసిన సానికొమ్ము ప్రస్తుతం వేజ్ బోర్డు ద్వారా ముందు ముందు సేవలు విస్తృతపరిచేందుకు సిద్ధమవుతున్నారు. కాగా సానికొమ్ము శంకర్‌రెడ్డికు రాష్ట్రస్థాయిలో సముచిత స్థానాన్ని కల్పించిన ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌తో పాటు బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు గజ్జి రాంబాబు, బిఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వేజ్ బోర్డ్ చైర్మన్ పి.నారాయణకి, ప్రభుత్వ విప్, బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.



# రైతులు సాగుకు సమాయత్తం కావాలి

## -మణుగూరు సహాయ

## వ్యవసాయ అధికారి తాతారావు

పినపాక (ప్రభాతవార్త):

రైతులు ఎప్పటికప్పుడు పంట మార్పిడి చేస్తూ ముఖ్యంగా వాణిజ్య పంటలకు ముగ్గు చూపాలని, మిశ్రమ వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని మణుగూరు సహాయ వన్యవసాయ అధికారి తాతారావు తెలిపారు. మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏవో వెంకటేశ్వర్లుతో సాగుకు సమాయత్తం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రైతులు ఎల్లప్పుడూ ఒకే రకమైన పంటలు సాగు చేయకుండా వివిధ రకాల వాణిజ్య పంటలను సైతం పండించేలా ఆలోచన చేయాలని సూచించారు. పంట మార్పిడి చేయడం వలన ఆర్థికంగా లాభాలు పొందటమే కాకుండా భూమిలోనే సాంద్రత పెరుగుతుందని అన్నారు. రైతులు ఎరువుల ఖర్చు తగ్గించడం కోసం తప్పనిసరిగా పచ్చిరొట్ట పెంచడం వలన భూమికి ఎరువు శాతం పెరిగి రసాయన ఎరువుల వాడకం తగ్గుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముప్పై కేజీల బస్తా ధర రూ.2407.50 ఉండగా రైతులకు సబ్సిడీపై రూ.1564.80లకి అందజేయడం జరుగుతుంది అని, రైతు లందరూ అవకాశాన్ని సద్వినియోగం పరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు కొమరం లక్ష్మణ్‌రావు, కే.రమేష్, డి.కేశవరావు, పురుగు మందుల దుకాణం యజమానులు మైత్రి వెంకటరెడ్డి, రైతులు గీద కొండయ్య, దేవిరెడ్డి సీతారామిరెడ్డి, తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస

# పత్రం అందుకున్న ఏఎస్ఐ వెంకట్‌రెడ్డి

ఆళ్లపల్లి (ప్రభాతవార్త):

ఆళ్లపల్లి ఠాణాలో పనిచేస్తున్న ఏఎస్ఐ వెంకటరెడ్డికి ఆయన ఉద్యోగ వృత్తిలో పోలీస్ శాఖలో ఉత్తమ సేవలను అందించడంతో ప్రత్యేకంగా గుర్తించి బుధవారం ఎస్పీ వినీత్, సీఐ ఇంద్రసేనారెడ్డి, వో. సతీష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు.



# టిఎస్ ఎంసెట్ ఫలితాలలో రెజోనెన్స్ విజయభేరి

ఖమ్మం విద్యా విభాగం, మే 25, (ప్రభాతవార్త):



2023 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్ మరియు అగ్రికల్చర్ ఫలితాలలో రెజోనెన్స్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఖమ్మం జిల్లాలోనే విజయభేరి మ్రోగించారు. గురువారం తెలంగాణ ఎంసెట్ ఫలితాలలో ఇంజనీరింగ్ విభాగంలో పి. సాయి లక్ష్మీ 1048, మౌక్తిక 1696, జోషిక శివాని 2905, రాజేష్ 3973 అన్సు 5447, మిధిలేష్ వర్దన్ 5940, పవన్ సాయి తేజా 6520 ర్యాంకులు సాధించారని ఈ స ందర్భంగా రెజోనెన్స్ డైరెక్టర్స్ ఆర్. వి నాగేంద్ర కుమార్, కొండా శ్రీధర్‌రావులు తెలిపారు. అగ్రికల్చర్ విభాగంలో నాజియ అంజుమ్ 1023, చంద్రిక లక్ష్మీ 3993, బి. వినీల 4077, అమన్ 7895, సాయినేహా 7989, బీణ 7930 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు రెజోనెన్స్ డైరెక్టర్స్ ఆర్. వి నాగేంద్ర కుమార్, కొండా శ్రీధర్‌రావు, ప్రిన్సిపల్స్ సతీష్, భాస్కర్‌రెడ్డి మరియు అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# ఎంసెట్ ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ



ఖమ్మం విద్యా విభాగం, మే 25, (ప్రభాతవార్త):

తెలంగాణ ప్రభుత్వం గురువారం విడుదల చేసిన ఎంసెట్ ఫలితాలలో ఖమ్మం కృష్ణవేణి కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయ డంకా మ్రోగించారని కళాశాల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావులు ఒక ప్రకటనలో తెలిపారు. కె. చందన 948, ఇ. శ్రీకాంత్ 1126, డి. విజయ్‌కుమార్, 2351, టి. నేహాసి 2386, జి. చైతన్య 2540, సిహెచ్. రోహిత 2895, ఎ. సతీష్ 3043, పి. నిఖిలశ్రీ 5078, బి. వాసు 5229, పి. శ్వేతారెడ్డి 5479, సేక్. సాహినన 5483, ఐ రిషిత 6490, డి. నిఖిత 6776,ఆర్. బృంధావని 6831, బి. రాకేష్ 6846, బి. జయశ్రీ 7103, ఎస్. వెంకట సాయితేజ 7534, కె. స్వాతి 7783, వి. తేజ 8135,టి. శ్రేష్ఠ 8194, డి. అఖిల 8754, మరి కొందరు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని వారు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ గుర్రం రాంచంద్రయ్య, అకాడమిక్ డీన్ శేఖర్ బాబు, అకాడమిక్ ఇంచార్జి వంశీకృష్ణ,ఏ.ఓ నిరంజన్ కుమార్‌లు విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

# బాటసారులకు మజ్జిగ పంపిణీ

సారపాక, (ప్రభాతవార్త):

గురువారం రోహిణికార్తె ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని సాకేతపురి నాలుగు రోడ్ల కూడలి, బస్టాండ్ సెంటర్ వద్ద సుదూర ప్రాంతము నుండి వచ్చి, పోయే ప్రయాణికులకు, బాటసారులకు ఉచితంగా 300 లీటర్ల చల్లటి మజ్జిగ వితరణ చేశారు. ఈ సేవా కార్యక్రమం పుర ప్రజలు, సహాయ, సహకారం, అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.రాంబాబు, ఎం.వి.సుబ్రహ్మణ్యం, కమలాకర్, వీరభద్రం వారు సహకరించారు. సాకేతపురి వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వై.కామేశ్వరరావు, సేవకులు రాంప్రసాద్, తాళ్లూరి నాగేశ్వరరావు, జాదవుల గోవర్ధన్, అయ్యప్ప, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.




### శ్రీ ముత్యాలమ్మ దేవి పున:ప్రతిష్ట

# మహోత్సవానికి హాజరైన మేయర్ నీరజ



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** కార్పొరేషన్ పరిధిలో గల 26వ డివిజన్ ప్రభ టాకీస్ సెంటర్ నందు శ్రీ ముత్యాలమ్మ దేవి పున:ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ రామబ్రహ్మం, సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్ పాల్గొని విగ్రహ ప్రతిష్ట ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలక్రమేనా నగర అభివృద్ధిలో గుడి భూమిలో కురిపోనా సందర్భేంగా పున:ర్నిర్మాణం ప్రతిష్టించాలని



ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయించి, మన రాష్ట్ర రవాణ శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్‌కుమార్ చొరవతో ఖాజీపుర్ హై స్కూల్ ప్రహరీ గోడను అమ్మవారి గుడి నిర్మాణానికి స్థలాన్ని అందించినందుకు జిల్లా కలెక్టర్‌కి, డీఈఓకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నగర మేయర్ ఆలయ నిర్మాణానికి గ్రానైటు సమర్పించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. అంనతరం అన్నదానమహోత్సవ కార్యక్రమాన్ని మేయర్ చేతుల మీదుగా ప్రారంభించారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని తీర్ధప్రసాదాలను స్వీకరించాలని, నగర ప్రజలు అమ్మవారి పునర్దర్శనం చేసుకొని కృపాకటాక్షలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, రాములు మేస్త్రి, శంకర మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# గ్రానైట్ పరిశ్రమ సమస్యలను, మౌలికవసతులను త్వరలోనే పరిష్కరిస్తాం

### -ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ,సుడా చైర్మన్ విజయ్‌కుమార్



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల హోటల్ నందు గురువారం ఖమ్మం గ్రానైట్ టైల్స్ మరియు పాలిసింగ్ ఓనర్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిధులుగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు. 2023-25 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని, గౌరవ సలహాదారులు బిల్లగిరి వెంకటేశ్వర్లు, షేక్ సైదులు యొక్క సలహా మేరకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన పాలకవర్గ సభ్యులు అందరూ మేయర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్ష కార్యదర్శులకు మేయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలో గ్రానైట్ టైల్స్ ఫ్యాక్టరీలకు సంబంధించిన సమస్యలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లి గ్రానైట్ పరిశ్రమ సమస్యలను, మౌలికవసతులను త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరవ డివిజన్ కార్పొరేటర్ నాగండలన కోటేశ్వరరావు, నూతన పాలకవర్గ సభ్యులు అసోసియేషన్ అధ్యక్షుడు నసీరుద్దీన్, ఉపాధ్యక్షులు రంగారెడ్డి, భీష్మారెడ్డి, కార్యదర్శి విజయభాస్కర్, సంయుక్త కార్యదర్శి కిరణ్‌కుమార్, శ్రీనివాస్, ట్రెజరర్ సుల్తాన్, ఈసీ మెంబర్లు శ్రీనివాస్, అల్తాఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారి గుడిని సందర్శించిన పీఠాధిపతి వెంకట్రాది స్వామి

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** బ్రహ్మంగారు కుల మతాలకతీతంగా అందరూ సమానమేనని ఆనాడే తెలిపిన గొప్ప సంఘ సంస్కర్త అని, ప్రతి ఒక్కరూ భక్తి భావన కలిగి సమాజ సేవలో పాలు పంచుకోవాలని శ్రీ మద్వి విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ముని మనవడు, బ్రహ్మంగారి మఠం ఎనిమిదవ తరం 12వవ పీఠాధిపతి వెంకటాద్రిస్వామి పేర్కొన్నారు. ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఖమ్మం వచ్చిన ఆయన గురువారం ఖమ్మం నగరం బోనకల్ రోడ్డులోని గణపతి సాయిబాబా గోవిందమాంబ సమేత శ్రీ మద్వివిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయాన్ని దర్శించి భక్తులకు తన ఆశీస్సులను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వెంకట్రాది స్వామిని పుష్ప గుచ్చాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆలయ నిర్మాణం, స్మాముల వారికి అందుతున్న పూజలు, న్విహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలను తెలుసుకొని ఆలయ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో



జరుగుతన్న ఉత్పాతాల గురించి కాలజ్ఞానంలో ఆనాడే బ్రహ్మంగారు తెలిపారని వివరించారు. ఇటీవల ప్రపంచాన్ని గడగడలాడించి కుదిపేసిన కరోనా మహమ్మారినితో విలవిలాడుతూ పిట్టల వలె మానువుల ప్రాణాలను కోల్పోతారని బ్రహ్మంగారు భవిష్యత్తును చెప్పారన్నారు. సమాజంలో జరిగే ఉత్పాతాలు కాలజ్ఞానంలో పొందు పరిచారన్నారు. కులాతీత, మతాతీత సమాజం కోసం పరితపించి ఆచరించి ఆ దిశగా ప్రచారం చేసిన గొప్ప వ్యక్తి బ్రహ్మంగారు అన్నారు. గృహస్తు జీవితం గడుపుతూ ముక్తి మార్గాన్ని అనుసరించిన అవతార పురుషుడు బ్రహ్మంగారని అన్నారు. కులాలు అడ్డుగోడలుగా నిలుస్తూ, మతాలు మారణ హోమాలను సృష్టిస్తున్నారని మానవులందరిది ఒకటే కులమని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహనీయుడు బ్రహ్మంగారు అన్నారు. వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు సజీవ సమాధి అయి 330 సంవత్సరాలు పూర్తి కావస్తున్నదని కుల వివక్షత, అంటరాని తనం వ్యతిరేకంగా కుల, మతాలకు అతీతంగా పల్లె పల్లెకు తిరిగి ప్రజలను చైతన్యం చేసిన గొప్ప తత్వవేత్త అని, బ్రహ్మంగారు భారత జాతి గర్వించదగిన గొప్ప సంఘ సంస్కర్త అని, ఆ భగవంతుని ఆశీస్సులు అందరికీ ఉండాలని, భక్తులకు తన ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నేలకొండ వీరాచారి, చిట్టోజు చిదంబరచారి, కోశాధికారి నాగార్జునపు బ్రహ్మం, నంచర్ల జనార్ధనాచారి, కీసరబాబు, ఆలయ అర్చకులు నర్సింగోస్ సతీష్ ఆచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఖాజీపూర హై స్కూల్‌లో నూతన డైనింగ్ హాల్, టాయిలెట్స్ నిర్మాణం కొరకు శంకుస్థాపన

### -శంకుస్థాపన చేసిన ప్రారంభించిన ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 26వ డివిజన్ ఖాజీపుర హై స్కూల్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా గురువారం ఖాజీపూర హై స్కూల్ నందు నూతన డైనింగ్ హాల్, టాయిలెట్స్ నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమానికి ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ కొబ్బరియ కొట్టి పనులను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. మున్సిపల్ సాధారణ నిధుల నుండి సుమారు రూ.10.95లక్షలతో నిర్మాణం పనులను చేపడుతున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు - మన బడి (మన బడి - బస్తీ) అనేది తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన పథఖం, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్ధులకు నాణ్యమైన విద్య, కొనసాగింపుతో పాటు దశల వారీగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి, విద్యార్థుల సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు మౌళిక వసతుల ఏర్పాట్లకై కోట్ల రూపాయలతో ఈ పథకం రూపొందించబడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డీ.ఈ స్వరూపరాణి, ఏ.ఈ జ్యోతి, వర్క్ ఇన్స్‌పెక్టర్ సతీష్ డివిజన్ బీసీ సెల్ నాయకులు గౌతమ్‌బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఎంసెట్ ఫలితాలలో బ్రిలియంట్ విద్యార్ధుల విజయకేతనం

**సారపాక ప్రభాతవార్త:** స్థానిక సారపాక బ్రిలయింట్ ఎంసెట్ జూనియర్ కాలేజ్ విద్యార్ధులు గురువారం ప్రకటించిన తెలంగాణ ఎంసెట్ ఫలితాలలో మరొకసారి విజయకేతనం ఎగురవేశారు. ఇంజనీరింగ్ విభాగంలో పైడి వెంకటేష్ 14868వ ర్యాంకు, కామిరెడ్డి చరణ్‌రెడ్డి 16647 ర్యాంకుల్లో మొదటి స్థానంలో నిలవగా అగ్రికల్చర్ విభాగంలో పోలిశెట్టి సునీల్‌కుమార్ 37564వ ర్యాంకు, బానోతు అంజనీ 48099 ర్యాంకులతో ముందంజలో నిలిచి బ్రిలియంట్ విద్యార్ధులు మరొక సారి సారపాక కీర్తి కిరీటాన్ని రాష్ట్ర స్థాయిలో నిలిపారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్ మాట్లాడుతూ.. గ్రామీణ ఎజెన్సీ ప్రాంత విద్యార్ధులు బ్రిలియంట్ కాలేజ్ నందు ఎంసెట్ కోచింగ్ తీసుకుని 99% ఉత్తీర్ణత సాధించినందుకు మాకు ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. ఈ ఎంసెట్ ఫలితాలలో మొదటి ర్యాంకులు సాధించిన విద్యార్ధులకు బిఎన్ఆర్ మెమెంటో ఇచ్చి అభినందనలు తెలియజేశారు. మంచి ఫలితాలను సాధించేందుకు సహకరించిన తల్లిదండ్రులకు, అధ్యాపకులకు ఈ సందర్భంగా బిఎన్ఆర్ ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్ అధ్యాపక బృందం, విద్యార్ధులు పాల్గొన్నారు.






# అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

**-మణుగూరులో**

**ఆదివాసీ సంఘాల జేపీసీ ర్యాలీ**

మణుగూరు, ప్రభాతవార్త, మే 25:

మణుగూరు మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. తొలుత ర్యాలీగా వచ్చిన ఆదివాసి సంఘాల జేపీసీ నాయకులు క్యాంపు కార్యాలయం వద్ద వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసి ఐకాస రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ, ఎన్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి. ఉషాకిరణ్‌లు మాట్లాడుతూ బీసీ కులాలైన 12 జాతుల వారిని ఎస్టీ జాబితాలో కలుపుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి పంపడాన్ని నిరసిస్తూ ఆదివాసీ సంఘాల జేపీసీ జాతీయ కమిటీ, రాష్ట్ర కమిటీ




పిలుపులో భాగంగా ర్యాలీలు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో వినతి పత్రం అందజేయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంఘాల జేపీసీ నాయకులు గోగ్గల రామకృష్ణ, వర్స శ్రీనివాస్, కొమరం శ్రీను, వజ్జా నర్సింహారావు, సిద్దబోయిన శ్రీకాంత్, కుంజా దుర్గ, కొమురం రాంమూర్తి, సుతారి నాగేశ్వరరావు, అంజిబాబు, గోవర్ధన్, కొమురం కాంతారావు, కృష్ణ, రమేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## విరివిగా మొక్కలు నాటాలి

మణుగూరు, ప్రభాతవార్త, మే 25:



ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి వాటిని రక్షించాలని మణుగూరు ఏరియా(సివిల్)ఇంజనీర్ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా కొండాపురం సీఎస్‌పీ వద్ద పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావన్, సాయికిరణ్, గురుమూర్తి, నాగేశ్వరరావు, గోపి, శివకృష్ణ, వెంకటేశ్వర్లు, బైసన్, రజబ్‌అలి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, మే 25:



మణుగూరు జడ్పీకో-ఎడ్యుకేషన్ హైస్కూల్ నందు జరుగుతున్న పలు రకాల అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గురువారం పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామిరెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గేదెదూడ మృతి

అశ్వాపురం,మే25,ప్రభాతవార్త.

పిడుగుపాటుకు గేదెదూడ మృతిచెందిన ఘటన గురువారం సాయంత్రం జగ్గారంలో చోటుచేసుకుంది. సోడె భద్రయ్యకు చెందిన గేదెదూడ ఆయన ఇంటి వెనుకభాగంలో కట్టివేయగా ఉరుములు మెరుపులతో గాలివాన రాగా పిడుగుపాటుకు దూడ మృతిచెందింది. సర్పంచ్ సున్నం రాంబాబు, కంసాని సత్యనారాయణ, గాలి బ్రహ్మానందరెడ్డి పిడుగుపడిన ప్రాంతాన్ని పరిశీలించారు.



# ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు రాస్తారోకో

**-ఎంటియు 1121ధాన్యాన్ని**

**తిరస్కరించిన మిల్లర్లు**

అశ్వాపురం,మే25,ప్రభాతవార్త.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆరిన ధాన్యాన్ని సకాలంలో ఎగుమతులు చేయడంలేదని నిరసిస్తూ గురువారం సాయంత్రం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో గొల్లగూడెం స్టేజీవద్ద మణుగూరు-కొత్తగూడెం ప్రధానరహదారిపై రైతులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. మండలంలో యాసంగి ధాన్యం కొనుగోలు చేసేందుకు అశ్వాపురం, నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘాల ఆధ్వర్యంలో సీతారామపురం, బీజీకొత్తూరు, మొండికుంట, మల్లెలమడుగు గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఒకవైపు రోజు గాలిదుమ్ముతో పాటు చెదురుమదురు వర్షంపడటం మరోవైపు పంపినధాన్యాన్ని మిల్లర్లు తిరస్కరిస్తుండటంతో



రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం నెల్లిపాక సొసైటీ ఆధ్వర్యంలో ఒక్కో ట్రాక్టరులో 150బస్తాల చొప్పున నాలుగు ట్రాక్టంలో ఎంటియు1121రకం ధాన్యం అశ్వాపురం రైస్‌మిల్లుకు పంపగా, ఆ రకం ధాన్యం మాకొద్దంటూ రైస్‌మిల్లు యజమాని తిరస్కరించగా ట్రాక్టర్లు తిరిగి కొనుగోలు కేంద్రాలకు చేరుకున్నాయి. 1121రకం విత్తనాలు నెల్లిపాక సొసైటీలోనే కొనుగోలు చేశామని, రైతు పక్షపాతినని చెప్పుకునే కేసీఆర్ మిల్లర్లు ధాన్యం ఎందుకు కొనుగోలు చేయడంలేదో తెలపాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. సమ్మెచేస్తున్న రైతులకు ఊరటనిచ్చేందుకు పోలీస్, వ్యవసాయ శాఖాధికారి ఉన్నతాధికారులతో మాట్లాడి హామీలిస్తున్నారే తప్ప తెల్లారి కథ మామూలే. దీంతో విసుగుచెందిన రైతులు సమ్మెబాట పడుతున్నారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి

**-మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియంలో**

**ఏర్పాట్లు పరిశీలించిన జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, మే 25:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా త్వరగా పూర్తి చేయాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియం నందు ఆవిర్భా దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పరిశీలించారు. అన్ని రకాల ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయడంతో పాటు వేడుకలకు అధిక సంఖ్యలో తరలి వచ్చే ప్రజలకు ఏలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, ఏలాంటి ఇబ్బంది రావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు డి. లలిత్‌కుమార్, డి. వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, రమేష్. శ్రీనివాస్, రామేశ్వర్‌రావు, షబ్బీరుద్దీన్, శోభన్, ప్రవీణ్‌కుమార్, టీబీజీకేఎస్ నాయకులు వీరభద్రయ్య, కాపా శివాజీ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటా ఇంకుడుగుంతలు నిర్మాణంపై అవగాహన

అశ్వాపురం,మే25,ప్రభాతవార్త.

ఇంటింటా ఇంకుడుగుంతలు నిర్మించుకోవాలని కోరుతూ గురువారం మండలకేంద్రంలోని ఎస్సీకాలనీ వాసులకు ఎంపీడీఓ గంట వరప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో భూగర్భజలాలు తక్కువలోతులోనే లభ్యమయ్యేవని, ప్రస్తుతం వర్షాబావం వల్ల, నీటివినియోగం పెరగడంవల్ల భూగర్భజలాలు అడుగంటాయని, 300నుండి400అడుగుల లోతునుండి వచ్చేనీటిలో ఆరోగ్యానికి హాని కలిగించే భారలోహాలు, రసాయనాలు వుంటాయని తెలిపారు. భూగర్భ జలాలలను పెంచేందుకు ప్రతిఇంటా ఇంకుడుగుంత ఆవశ్యకతను వివరించారు. సర్పంచ్ శారద, పంచాయతీ సెక్రటరీ సగ్గుర్తి కృష్ణచైతన్య, టెక్నికల్ అసిస్టెంట్ కాంతారావు, జర్పుల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

అశ్వాపురం,మే25,ప్రభాతవార్త.

వెంకటాపురం పంచాయతీలోని పాలవాగు గ్రామసమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ గురువారం సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్ మధుసూదన్‌రెడ్డి, మండల ఆర్గనైజర్ కాంపాటి జీవన్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ గంట వరప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్రాగునీరు, విద్యుత్, రహదారులు, పాఠశాల వంటి కనీస మౌలిక వసతులు లేక గ్రామస్తులు నానా ఇబ్బందులు పడుతున్నారని, కోట్ల రూపాయలతో నియోజకవరా ్గన్ని అభివృద్ధిపథంలో ముందంజలో వుందని చెప్పుకుంటున్న పాలకులకు ఇలాంటి గ్రామాలు కనిపించకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం ఇలాంటి గ్రామాలపైన దృష్టి సారించి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. రాజశేఖర్‌రెడ్డి, కోరం బుచ్చిరాములు, గ్రామస్తులు మడకం రాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును విజయవంతం చేయాలి



తుర్కపల్లి, ప్రభాతవార్త :
కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ నాగారం మహేందర్ కోరారు. గురువారం తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కంటి సమస్యలు ఉన్న వారు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మందులు, కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సోమేష్‌నాయక్, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశావర్కర్‌లు మంగ, భాగ్యలక్ష్మి, వనజ, సంతోష, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల గోడౌన్‌లను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో గల శ్రీవెంకటేశ్వర ఫర్టిలైజర్స్ గోదాములను జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, యాదగిరిగుట్ట డివిజన్ వ్యవసాయ అధికారి పద్మావతి గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్ స్టాక్ రిజిష్టర్ పరిశీలించారు. ఎరువుల శాంపిల్స్‌ను తీసి టెస్టింగ్‌కు పంపించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి దుర్గేశ్వరి పాల్గొన్నారు.

## దత్తాయపల్లిలో కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు



తుర్కపల్లి, ప్రభాతవార్త :
తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో జరిగిన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా గురువారం టీపీసీసీ అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్యరెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్, కాంగ్రెస్ నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని స్థానిక ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుకల వెంకటేష్‌గౌడ్, మీసం రాజయ్య, గడ్డమీది యాదగిరి, అరిగె మహిపాల్, నల్ల బాలకృష్ణ, గొప్ప జలంధర్‌రెడ్డి, బంగారు రెడ్డి, విజయసింహారెడ్డి, సురేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

–

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట గ్రామంలో మరణించిన సంగెం బుచ్చమ్మ కుటుంబానికి గురువారం స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మధు, రాములు, కర్ణాకర్, పరశురాములు, రమేష్ గౌడ్, నాని, కనకయ్య, అవినాష్, వేణు, వినయ్, ప్రశాంత్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నాగారి



రాజాపేట ప్రభాతవార్త:
మండల కేంద్రంలో చింతం సత్తయ్య ఇటీవల మరణించగా గురువారం కుమారుడు రాజు కుటుంబ సభ్యులను తెలంగ ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రీతం నాగారి, మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, జిల్లా కార్యదర్శి బెడిద నర్సింలు, ఎస్సీ సెల్ నాయకులు అర్వపల్లి మండపాటి అధ్యక్షులు నరేష్, బిక్షపతి తదితరులు పరామర్శించారు.

## చల్లూరులో శ్రీనివాస్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని చల్లూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మద్ది కలమ్మ కుటుంబాన్ని గురువారం పరామర్శించి ఆ కుటుంబానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బుల్లెట్ మాధురి, ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్ నేతృత్వంలో 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ పెంట నాగరాజు, బూతు అధ్యక్షులు చాప మల్లేశం, ఉప్పల కిరణ్, పెంట రామకృష్ణ, మహేశ్వరం గణేష్, పెంట దశరథ, పెంట శ్రీహరి, పెంట లక్ష్మీనారాయణ, గుంటి నరేష్, చిక్కుడు కరుణాకర్, పెంట శ్రీనివాస్, మండల ప్రచారక సామల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంటను సందర్శించిన డిఆర్‌డిఏపిడి



రాజాపేట ప్రభాతవార్త:
మండలంలోని రేణిగుంట గ్రామాన్ని గురువారం డిఆర్డిఏ పిడి నాగిరెడ్డి సందర్శించారు. గ్రామంలోని నర్సరీని, స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మూడు వాల్ పెయింటింగ్‌ను పరిశీలించారు. నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్‌రావు, ఎంపీఓ దినకర్, ఈసీ, టీఏ తదితరులు పాల్గొన్నారు.





## ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



ఇల్లెందు, ప్రభాతవార్త :
రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను సింగరేణిలో ఘనంగా నిర్వహించాలని ఏరియా జీఎం ఎం.షాలేమురాజు సూచించారు. గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో జూన్ 2న వేడుకలు డిపార్ట్‌మెంట్లలో ఉదయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం, గనులు, కార్యాలయాలలో మామిడి తోరణాలు, కొబ్బరి ఆకులు, అరటి చెట్లతో, రంగురంగుల విద్యుత్ దీపాలు రంగు కాగితాలతో అలంకరించాలని సూచించారు. తదుపరి నిర్వహించే తెలంగాణ పరుగులో అధిక సంఖ్యలో పాల్గొనాలని సాయంకాలం జేకే కాలనీలోని సింగరేణి పాఠశాల మైదానంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల ప్రదర్శనశాలలు తెలంగాణ రుచులను తెలిపే తినుబండారాల శాలలు, తెలంగాణ సాంస్కృతిని తెలిపే సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలని సూచించారు. వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అందుకు కావాల్సిన ప్రణాళికను రూపొందించుకోవాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. సమావేశంలో ఎస్వోటూ జీఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షులు పంజాల శ్రీనివాసు, ఏజీఎం ఐఈడి ఎం.గిరిధరరావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ రామచంద్ర, పర్చేజ్ అధికారి దిలీప్‌కుమార్, డాక్టర్ మల్లారెడ్డి, ఐటీ మేనేజర్ సుధాకర్, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, ఇతర అధికారులు శ్రీహరి, పవన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## 11 ఉపకులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధం



ఇల్లెందు, ప్రభాతవార్త :
రాష్ట్ర ప్రభుత్వం 11 ఉపకులాలను ఎస్టీ జాబితాలో అసెంబ్లీ సాక్షిగా చేర్చడం రాజ్యాంగ విరుద్ధమని, అట్టి తీర్మానాన్ని కేసీఆర్ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఎస్టీ సంఘాల రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు గురువారం క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు క్యాంపు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం నరసింహారావుదొరలు మాట్లాడుతూ తమ పోరాటానికి ప్రజాపంథా పూర్తిగా మద్దతు ప్రకటించిందన్నారు. ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టినప్పుడు నోరు మూసుకొని ఉన్న ఎస్టీ ఎమ్మెల్యేలు అందరూ ఎస్టీ జాతికి ద్రోహం చేస్తున్న వారే అని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పూనెం బాలకృష్ణ, డివిజన్ నాయకులు డి.వీరభద్రం, ప్రజాపంథా నాయకులు నాయిని రాజు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వృద్ధి, తుడుందెబ్బ నాయకులు కొమరం బుచ్చయ్య, ఈసం కృష్ణలు పాల్గొన్నారు.

## ఘనంగా రాజమల్లు వర్థంతి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :
ఇల్లెందు ఐఎన్‌టీయూసీ, పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీహెచ్ రాజమల్లు 12వ వర్ధంతి పార్టీ కార్యాలయంలో గురువారం పీసీసీ జనరల్ సెక్రటరీ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి హాజరై రాజమల్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ పట్టణ అధ్యక్షునిగా ఒంటి చేత్తో ఎంతో మంది కౌన్సిలర్లను గెలిపించుకొని పార్టీకి ఎంతో సేవ చేశారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు లింగాల జగన్నాథం, దొడ్డ డానియల్, పులి సైదులు, నర్సిరెడ్డి, ప్రవీణ్‌నాయక్, సుదర్శన్‌కోరి, దళ్‌సింగ్‌నాయక్, చిన్న, శంకర్‌నాయక్, జాఫర్, జీవీ భద్రం, ఈశ్వర్‌గౌడ్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వాగొడ్డుగూడెంలో పర్యటించిన ఆర్‌డిఓ స్వర్ణలత



**అశ్వారావుపేట రూరల్, మే 25 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఊట్లపల్లి పంచాయతీ పరిధిలోని వాగొడ్డుగూడెం గ్రామంలో ఆర్‌డిఓ స్వర్ణలత గురువారం పర్యటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆర్ఓఎఫ్ఆర్ సర్వే జరుపగా వాగొడ్డుగూడెం గ్రామంలో అధికారులు నిర్వహించలేదు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంత పోడు



సాగుదారులు ఉన్నతాధికారులు దరఖాస్తులు చేసుకోవడం, హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. కాగా ఆర్‌డిఓ ఆ భూములను రెవెన్యూ, అటవీ అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ నేపథ్యంలో పోడు సాగుదారుతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తాము హైకోర్టును ఆశ్రయించగా సర్వే నిర్వహించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు వచ్చినట్లు తెలిపారు. గత 30 ఏళ్ళుగా తాము ఈ భూములను నమ్ముకొని జీవనం సాగిస్తున్నామని కావున మాకు నా ్యయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విల్సన్, అటవీ అధికారులు, ఎంపిడిఓ శ్రీనివాసరావు, సర్పంచ్ జ్యోత్స, ఆదివాసీ సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ జాబితాలో బిసి కులాలను కలపొద్దు



**అశ్వారావుపేట రూరల్, మే 25 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 11 బిసి కులాలను ఎస్టీ జాబితాలో కలిపే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆదివాసీ జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎమ్మెల్యేకు వినతి చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి మనుగడ దెబ్బతీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 30లక్షల జనాభా కలిగిన 11 బిసి కులాలను ఎస్టీ జాబితాలోకి చేర్చడానికి ప్రభుత్వం ఫిబ్రవరి 10న ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపుతునా ్నమని కెసిఆర్ ప్రకటించారని రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ఈ విషయంపై 12 మంది గిరిజన ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఊకే ముత్తయ్య, ధర్మరాజు, స్వామి పాల్గొన్నారు.

## బిసి గురుకుల నూతన భవనాన్ని ప్రారంభించిన ఎంపిపి

**అశ్వారావుపేట రూరల్, మే 25 ప్రభాతవార్త:**
అశ్వారావుపేటలో బిసి బాలుర గురుకుల



పాఠశాల నిమిత్తం నూతనంగా నిర్మించిన బిల్డింగ్‌ను నిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి గురువారం ప్రారంభించారు. గతంలో ఉన్న భవనం విద్యార్థులకు సరిపోక పోవడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు కంచర్ల భాస్కర్‌రావును కోరగా ఈ భవనం అన్ని రకాల వసుతలతో నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వేముల భారతి, బిఆర్ఎస్ నాయకులు మోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, వాసవిక్లబ్ అధ్యక్షులు శీమకుర్తి సుబ్బారావు పాఠశాల హెచ్ఎం మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ కాంగ్రెస్



**దమ్మపేట ఏజెన్సీ,మే 25,ప్రభాతవార్త:**
ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమాన్ని టిపిసిసి సభ్యురాలు ఒగ్గెల పూజ నిర్వహించారు. దమ్మపేట మండలం, వడ్లగూడెం గ్రామంలో శుక్రవారం ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, రూ. 500 లకే వంట గ్యాస్, రూ.4 వేలు నిరుద్యోగులకు బృతి, ధరణి పోర్టల్ రద్దు వంటి పథకాలు అమలు చేస్తుందని అమె అన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కాంగ్రెస్ పథకాలను వివరించారు. ఈ కార్యమ్రంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బూసి పాండురంగ,, కాంగ్రెస్ సీనియర్ నాయుకలు వెంకయ్య, కందుల వెంకటేశ్వరరావు, మంగయ్య, కంటె కేశవ, చిట్టూరి వెంకట్, ఎస్‌కె. బషీర్, రాంబాబు, దీప్తి, విజయ, పావణి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



**అన్నపురెడ్డిపల్లి, మే 25, ప్రభాతవార్త**
మండలంలోని విత్తన దుఖానదారులు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందనివ్యవసాయాధికారిణి అనూష హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని పలు విత్తన విక్రయ దుఖానాలనుయస్.ఐ షాహినా తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వ్యవసాయ సీజన్‌ప్రారంభమవుతున్నందున రైతులు నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని, కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, పంట చేతికి వచ్చే వరకు బిల్లులు జాగ్రత్త పరచాలని సూచించారు. నకిలీ విత్తనాలుఎవరైనా గుర్తించినట్లైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దుఖాన దారులు స్టాక్ బోర్డులను ఏర్పాటు చేసివిత్తన రకాలు, నిల్వలను తప్పని సరిగా బహిర్గతం చేయాలన్నారు. వీరి వెంట వ్యవసాయ విస్తరణాధికారి ప్రశాంత్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ముగిసిన కంటివెలుగు

**అన్నపురెడ్డిపల్లి, మే 25, ప్రభాతవార్త**




అందత్వ రహిత తెలంగాణా సాధించే దిశగా తెలంగాణా ప్రభుత్వం ప్రారంభించిన రెండవ విడత కంటివెలుగు మండలంలో జనవరి 18 న ప్రారంభమై మే 25 తో ముగిసిందని మండల వైద్యాధికారిణి ప్రియాంక అన్నారు. మండల వ్యాప్తంగా నిర్వహించిన క్యాంపులలో 11,198 మందినిపరీక్షించి 3,044 మందికి కంటి అద్దాలు పంపిణీ చేయటం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా కంటి శుక్లాలుకలిగి ఉన్న 1200 మందిని గుర్తించి ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు తెలియజేశారు. ఈ క్యాంపులలోకంటి వెలుగు ప్రత్యేకాధికారి తన్మయి, కంటి పరీక్షా నిపుణులు శ్రీకాంత్, డాటా ఎంట్రీ ఆపరేటర్ సతీష్, ఏయన్‌యమ్‌లు, ఆశాలు పాల్గొన్నారన్నారు.




## ధ్వజస్తంభ ప్రతిష్టకు ముస్తాబవుతున్న వేణుగోపాలస్వామి ఆలయం



**దమ్మపేటరూరల్,మే 25 ప్రభాతవార్త :**
పట్టణకేంద్రంలో ఉన్న శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ఈ నెల 29 నుండి 31 వరకు జరుగు ధ్వజస్థంభ ప్రతిష్టా మహోత్సవానికి గాను ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి త్రిదండి చిన్నజీయర్ స్వామి వారు ముఖ్య ఆహ్వానితులుగా విచ్చేయనున్నట్లు ఆలయకమిటీ గురువారం తెలిపింది. ప్రముఖ వేదపండితులు, అంతర్జాతీయ అవార్డు గ్రహీత,సిద్దాంతి,వాస్తుజ్యోతిష్యులు బ్రహ్మశ్రీ కామవరపు విజయమారుతీ శర్మ పర్యవేక్షణలో ఆలయానికి యాగశాల కార్యక్రమాలు, ధ్వజస్థంభ ప్రతిష్టా యంత్రములు వాస్తు సంబందిత విషయాలను నిత్యం పరిశీలన చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ పసుమర్తి వీరేశ్వరరావు తెలిపారు. ఈ నెల 31 న ధ్వజస్థంభ ప్రతిష్టలో మత్స్య,కూర్మ,వాస్తు దోష యంత్రాలను ప్రాణప్రతిష్ట చేయనున్నట్లు తెలిపారు.

***బంగారు నాణాల కలకలం :***
పాత ధ్వజస్థంభం శిధిలావస్థకు చేరడంతో ఈ నెల 15 వతేదీన అట్టి



ధ్వజాన్ని గ్రామస్థుల సమక్షంలో పూర్తిగా నిర్వీర్యం చేసి, తొలగించారు. 14 వ శతాబ్దపు ఆలయం కావడంతో అందులో ధ్వజ స్థంభం క్రింద ఆనాటి రాగి నాణాలు,వెండి నాణాలు కొన్ని బయల్పడ్డాయి. అవి పూర్తిగా మట్టితో కప్పబడి ఉన్నందున వాటిని తెలిసీ తెలియని వారు బంగారు నాణాలు బయటపడ్డాయని గ్రామంలో పుకార్లు చేయడంతో కొంతమేరకు దుష్ప్రచారం జరిగింది. వాటిని తిరిగి వైస్ యంపిపి దారా మల్లికార్జునరావు, ఆలయకమిటీ ,వేదపండితులు,మరి కొంతమంది గ్రామస్థుల మద్యలో గురువారం పరిశీలన చేశారు. అవి పూర్తిగా 1895,97,నాటి రాగి నాణాలని గుర్తించారు. వీటిని తదుపరి తరం వారికి చూపడానికి గాను గ్రామ పెద్దల సూచన మేరకు ఒక చక్కని ఫోటో ఫ్రేమ్‌లో అమర్చి భక్తుల దర్శనార్ధం ఆలయంలో భద్రపరిచే విధంగా కమిటీ సభ్యులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పసుమర్తి మురళీకృష్ణ, దారా తాతారావు, మహంకాళి సత్యనారాయణ, భీమవరపు శ్రీనివాసరావు, దారా గోపి, పసుమర్తి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## నేడు దివ్యాంగులకు ఉచిత బస్ పాస్ మేళా

**దమ్మపేట ఏజెన్సీ,మే 25,ప్రభాతవార్త:**
అర్హులైన దివ్యాంగులకు 50 శాతం రాయితీతో కూడిన బస్ పాస్‌లను అందిస్తున్నామని, సత్తుపల్లి డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి తెలిపారు. దమ్మపేటకు చెందిన చినశెట్టి పవణ్ కుమార్ చారిటబుల్ ట్రస్టు సహకారంతో సత్తుపల్లి డిపో ఆధ్వర్యంలో దమ్మపేట మెయిన్ రోడ్డు కోకిల్ సెల్ పాయింట్ వద్ద నిర్వహించడం జరుగుతందని ఆమె తెలిపారు. అర్హులైన దివ్యాంగులు శుక్రవారం ఉదయం 10 .గంటలకు సదరం సర్టిఫికెట్, ఆధార్ జీరాక్స్, ఫాస్‌ఫోటోతో హాజరై ఈ కార్యక్రమాన్ని సధ్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# గ్రేట్ విజన్ గత సేవలు అభినందనీయం: డాక్టర్ మురళీకృష్ణ

## నూతన అధ్యక్షురాలిగా వరలక్ష్మి

వైరా, మే25,(ప్రభాతవార్త:

లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ గత సంవత్సరం జిల్లాలో నూతన క్లబ్ అయినప్పటికీ అనేక సేవలతో ముందు ఉందని విద్యార్థులు ఆర్థిక చేయూత, లాబ్‌టాప్‌లు, కుట్టుమిషన్‌లు, ట్రైసైకిళ్ళు, ఉచిత కంటి ఆపరేషన్ లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి నూతన క్లబ్ జిల్లాలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని ఫాస్ట్ జిల్లా డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు. అదే స్ఫూర్తితో ఎన్నో కార్యక్రమాలు 2023-24 సంవత్సరంలో కూడా మరిన్ని సేవలను మంచి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఇంకా ముమ్ముందు కూడా పేదలకు, నిరుపేదలకు సేవలు విస్తృతంగా సేవలు అందించాలని



పేర్కొన్నారు. గ్రేట్ విజన్ క్లబ్ జనరల్‌బాడీ సమావేశంలో 2023-24 సంవత్సరానికి గాను గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులుగా లయన్ వుంద్రు వరలక్ష్మి, కార్యదర్శిగా లయన్ కొరకొప్పుల దివ్య, కోశాధికారిగా లయన్ లగడపాటి లక్ష్మీరాజ్యం, వైస్ ప్రెసిడెంట్‌గా లయన్ తోటకూర శ్రీకాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు క్లబ్ ఎక్సటెన్షన్ చైర్మన్, లయన్స్‌క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కాపా మురళీకృష్ణ ప్రకటించారు. గత సంవత్సరం కంటే మెరుగైన సేవా కార్యక్రమాలు చేస్తామని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన కమిటీకి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, విడిజి2 నంబూరి మధుసూదనరావు, లగడపాటి ప్రభాకర్‌రావు, డాక్టర్ శ్రీధర్‌గౌడ్, మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, జిల్లా మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, నూకల ప్రసాదరావు, శ్రీనివాసరావు, వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, గజ్జల కృష్ణమూరినత, పెనుగొండ ఉపేంద్రరావు, గంగవరపు కిషన్‌రాయ్, కొమ్మినేని భారతి, శివప్రసాద్, పూనాటి వంశీ, వుయ్యూరు రామకృష్ణ, వైరా లయన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం మంచి కార్యక్రమం: డాక్టర్ కాపా చంద్రకళ



వైరా, మే25,(ప్రభాతవార్త:

లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ, వైష్ణవి ఫుడ్స్ ప్రైవేటు లిమిటెడ్ వారు మురళీకృష్ణ హాస్పిటల్ నందు రోహిణికార్తె సందర్భంగా పేషెంట్లకు, ఆర్‌టిసి బస్టాండ్ వైరా నందు ఉచితంగా మీల్స్ ఆన్ వీల్స్‌లో భాగంగా గురువారం మజ్జిగ ప్యాకెట్లను ప్రజలకు సుమారు 500 మందికి ఆమె అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రకళ మాట్లాడుతూ 78 రోజులుగా మీల్స్ అండ్ వీల్స్ ప్రోగ్రాం ప్రజలకు అందిస్తున్న వైరా లయన్స్‌క్లబ్‌ను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు, రీజినల్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్‌రావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, నరేష్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాలి దుమారానికి కూలిన ఇల్లు

కారేపల్లి, ప్రభాతవార్త, మే 25



సింగరేణి మండలంలో బుధవారం సాయంత్రం గాలి దుమారం వర్షం ప్రబావంతో గుంపెళ్లగూడెంలో వాంకుడోతు సునీత ఇల్లు కూలిపోయింది. ఇంటికి పైకప్పుగా వేసిన రేకులు గాలికి ఎగిరి పడటంతో పాటు ఇల్లు కుప్పకూలింది. అదేవిదంగా మండలంలోని పలు ప్రాంతాలలో విద్యుత సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. రహదారి మార్గాలపై చెట్ల కొమ్మలు విరిగి వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. గుంపెళ్లగూడెం సర్పంచ్ రాములు, వీరబాబు, 8వ వార్డు సభ్యులు సైదులు చిన్నా కూలిన ఇంటిని సందర్శించి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందచేసేలా సహకరిస్తామని చెప్పారు.

## అక్షర భారతి గ్రంధాలయానికి విరాళం



ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం కూరెళ్ల గ్రామంలో అక్షరాభారతి గ్రంధాలయాన్ని పూర్వ విద్యార్థి కొత్తోజు జగదీష్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంధాలయ అభివృద్ధి కోసం ప్రతి సంవత్సరానికి రూ.10వేలు, వీక్లీ మాక్సిన్ విరాళి ఇస్తానన్నారు. కూరెళ్ళలోని విద్యార్థులు గ్రంధాలయంలోని పుస్తకాలను చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఎలకల చంద్రయ్య (పెదగాని) గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారులు ఎరుకుల వెంకటేశ్వర్లుగౌడ్, ఎరుకల నర్సయ్యగౌడ్ ఈనాడు పేపర్ సంవత్సరం చందా ఇస్తానని అన్నారు. శ్రీరామోజు అంజయ్యచారి స్వతంత్ర్యం జ్ఞాపకార్థంగా వారి కుమారుడు శ్రీరామోజు ఉత్తరాచారి కూరెళ్ళ అక్షర భారతి గ్రంధాలయానికి నమస్తే తెలంగాణ పేపర్ సంవత్సరం చందా ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ రమేష్, శ్రీరామోజు ఉత్తరాచారి, ఎరుకుల నరసింహా, ఎరుకల స్వామి, భాషబోయిన లింగయ్య, ఉప్పల నరసింహకందుల సంతోష్, మారుపాక వెంకటేష్ ఉన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టలో పాల్గొన్న రామ్మూర్తి నాయక్



కారేపల్లి, ప్రభాతవార్త, మే 25

సింగరేణి మండలం జైత్రాంతండాలో ఆంజనేయస్వామి ముత్యాలమ్మ, బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమానికి గురువారం టిపిసిసి సభ్యులు దారావత్ రామ్మూర్తి నాయక్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. నిర్వాహక కమిటి సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రతిష్టా కార్యక్రమాల్లో పాల్గొన్న నేతలు ప్రత్యేక పూజలు చేసారు. దైవభక్తితో ఏర్పాటుచేసిన కార్యక్రమం విజయవంతం కావాలని వ్యవసాయ పంటలతో రైతులు వర్ధిల్లాలని నేతలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత బద్రునాయక, గ్రామసర్పంచ్ లక్ష్మణ్, మంగీలాల, బాసు, లాకావత మంక్యా, దేవ, రవి, నాగులు, రాజేష్ శంకర్‌నాయక్, నరేష్, చిన్న, కిషన్, రాందాస్, రాంబాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రీషుని సేవలో ఎమ్మెల్సీ చిన్నపురెడ్డి

### బంగారు శఠగోపం నిమిత్తం రూ.62లక్షలు విరాళం



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై గల శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని గురువారం ఎమ్మెల్సీ చిన్నపురెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థాన ప్రాంగణానికి చేరుకున్న వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదశీర్వచనం అందజేశారు. దేవస్థాన అధికారులు ఘనంగా శాలువాతో సత్కరించి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చిన్నపురెడ్డి శ్రీస్వామి వారికి బంగారు శఠగోపం నిమిత్తం రూ.62లక్షల విరాళాన్ని డీడీ రూపంలో దేవస్థాన అధికారులు, సూపరింటెండెంట్ ఉడెపు రాజు, నరేష్‌లకు అందజేశారు.

## మృతుల కుటుంబానికి బియ్యం పంపిణీ

తుర్కపల్లి, ప్రభాతవార్త :

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వల్లపు యాదమ్మ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం, గంధమల్ల గ్రామానికి చెందిన కరకపట్ల చంద్రమ్మ అనారోగ్యంతో మృతిచెందడంతో ఆమె కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని గురువారం పడాల ఫౌండేషన్ చైర్మన్ పడాల శ్రీనివాస్, బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల వెంకటేష్‌యాదవ్, బూతు అధ్యక్షుడు తాటికొండ నరసింహులు, కానుగంటి భాస్కర్‌యాదవ్, ఒరిగి మహేందర్, కనకరాజు, కొత్త నరేష్, చికోటి కృష్ణ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బూత్ అధ్యక్షుడు ఆలేటి రాందాస్, బచ్చలి గోపి, నాగాయపల్లి శంకరయ్య, బోళ్ళ జాంగిర్, గడిపిన నరసింహులు, స్థాపకిష్టయ్య, బోళ్ళ పాండు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మాజీ ఎంఎల్ఏ పర్యటన

కారేపల్లి, ప్రభాతవార్త, మే 25



మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ గురువారం మండలంలో పర్యటించారు. గిద్దెవారి గూడెంలో పల్లెపాటి రామకృష్ణ-లావణ్య వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు .భూక్యా వీరేందర్-మౌనిక దంపతులను కూడా ఆశీర్వదించారు మార్గమధ్యంలో వస్తుండగా ఉపాధి హామీ కూలీలు కనబడటంతో వారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్, ఉన్నం వీరేందర్, అనుమకొండ రమేష్, షఫీ, కడారి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్‌కి ఎంపికైన క్రీడాకారులు

మోత్కూరు ప్రభాతవార్త:





జిల్లాలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిఎం కప్ క్రీడాపోటీలలో సెక్రెర్డ్ హైస్కూల్‌కు చెందిన క్రీడాకారులు 22, 23, 24 తేదీలలో జరిగిన పోటీలకు ఎండి.ఆయుష కబడ్డీ, బి.అభినయ ఫుట్‌బాల్‌లో ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ తానయ్య, పీఈటీ మోత్కూరు యాదయ్య తెలిపారు. వీరు ఈనెల 28,29,30 తేదీలలో జరగబోయే రాష్ట్ర స్థాయి సిఎం కప్ పోటీలలో పాల్గొంటారని పీఈటీ మోత్కూరు యాదయ్య తెలిపారు.

## బియ్యం పంపిణీ

తుర్కపల్లి, ప్రభాతవార్త :

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వల్లేపు యాదమ్మ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ ద్వారా 50 కిలోల బియ్యాన్ని గురువారం ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్‌యాదవ్ సహకారంతో ఓబీసీ మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లెపు రమేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

# నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి రూ. 43 కోట్లు మంజూరు

## పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయాలని మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

*సత్తుపల్లి, మే 25,ప్రభాతవార్త:*

నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి గాను ప్రభుత్వం రూ. 43 కోట్లు మంజూరు చేస్తూ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మాత్యులు వేముల ప్రశాంత్‌రెడ్డి నిధుల కాపిని మంత్రి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు గురవారం అందజేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో పలు మార్లు రోడ్ల మంజూరు చేయాలని వినతిపత్రాలు ఇవ్వడంతో మంత్రి స్పందించి ఈ నిధులు మంజూరు చేసినందుకు గాను ఈ సందర్భంగా ఎమ్మెల్యే సం డ్ర వెంకటవీరయ్య ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. మంజూరైనటువంటి నిధులు ఈ గ్రామాలలో రోడ్ల నిర్మాణాలకు గాను వెచ్చించనున్నారు.

కల్లూరు మండలంలో చిన్నకోరుకొండ, ఆర్లపాడు రోడ్డు నిర్మాణాలకు గాను రూ. 4 కోట్ల 70 లక్షలు, తల్లాడ నుంచి కొడవటి మెట్ట వయా నారాయణపురం వరకు రూ. 5 కోట్ల 50 లక్షల నిధులు కేటాయించారు. అదే విధంగా ఇదే మండలం కలకొడిమ, వెంకటాపురం, వయా బస్వాపురం వరకు రూ. 5 కోట్లు నిధులు కేటాయించారు. సత్తుపల్లి మండలంలో సత్తుపల్లి నుంచి వెంకటాపురం వరకు వయా సిద్దారం, సదాశివునిపేట గ్రామాల మీదుగా రోడ్ల నిర్మాణాలకు రూ. 12 కోట్ల 70 లక్షలు గతంలో మంజూరు కాగా, ప్రజల యొక్క రవాణా దృష్ట్యా ఈ గ్రామాలలో డబుల్ రోడ్డు నిర్మించాలని ఆర్ అండ్ బి మంత్రి ప్రశాంత్‌రెడ్డిని ఎమ్మెల్యే సండ్ర కోరగా, దీనికి స్పందిస్తూ మంత్రి డబుల్ లైన్ రోడ్డు నిర్మాణానికి గాను రూ. 27 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే తల్లాడ మండలంలో తల్లాడ, గంగదేవిపాడు, వయా మల్లారం వరకు రోడ్డు నిర్మాణానికి అధనంగా మరో రూ. 2 కోట్లు మంజూరు చేస్తూ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి జీవో విడుదల చేశారని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. రోడ్ల నిర్మాణానికి గాను నియోజకవర్గంలో నిధులు మంజూరు చేసినందుకు ప్రజల తరపున ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కృతజ్ఞతలు తెలిపారు.





**జూనియర్ కళాశాలకు అనుమతులివ్వండి :**

జన్మనిచ్చిన పురిటి గడ్డ రుణం తీర్చుకోవాలని సొంత ఖర్చులతో స్వగ్రామమైన వేంసూరు మండలం, కందుకూరు గ్రామంలో మాతృమూర్తి బండి సోమ కాంతమ్మ పేరుతో హెటిరో డ్రగ్ అధినేత, రాజ్య సభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి తన తల్లి పేరుతో నూతన హంగులతో నిర్మిస్తున్న జూనియర్ కళాశాలకు ప్రభుత్వ పరమైన అనుమతులు ఇవ్వాలని హైదరాబాదు నందు అంబేద్కర్ సచివాలయంలో

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గురువారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కలిసి వివరించారు. రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి స్వగ్రామమైన కందుకూరులో అధునాతనమైనటువంటి హంగులతో నిర్మించే ఈ జూనియర్ కళాశాలలో చుట్టు పక్కల గ్రామాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలనే ఆలోచనతో పార్థసారథిరెడ్డి ఈ కళాశాలను నిర్మిస్తున్నారని, ఈ కళాశాలకు ప్రభుత్వం స్పందించి అనుమతలు ఇవ్వాలని మంత్రిని ఎమ్మెల్యే సండ్ర కోరారు. అదే విధంగా నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ఈ పాలిటెక్నిక్ కళాశాల వారికి ఎంతో విద్యా బాటలు వేయడానికి ఉపయోగ పడతుందని ఆయన అన్నారు ఇంజనీరింగ్‌గా ఎదగాలనే ప్రతి విద్యార్థి కోరిక తీర్చేందుకు సాంకేతికి విద్యను ప్రభుత్వ పరంగా అందించేందుకు సత్తుపల్లిలో పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసి సాంకేతిక విద్యను అందించేలా దోహదపడాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఎమ్మెల్యే సండ్ర వినతిపత్రం అందజేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో నీలాద్రి ఆలయం తాళ్లూరి వెంకటాపురం సత్తుపల్లి పట్టణంలోని హనమాన్ నగర్‌లో మంజూరైన ఆలయాల పురోగతి పనులకు టెండర్ల ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చే యాలని రాష్ట్ర దేవాదయ, ధర్మాదయ, అటవీపర్యావరణ శాఖ మంత్రి ఎ. ఇంద్రకరణ్‌రెడ్డిని రాష్ట్ర బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో గురువారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కలిసి విజ్ఞప్తి చేశారు.




## స్వయం సహాయక సంఘాలకు ఋణాల పంపిణి

*తల్లాడ, మే 25, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ నందు గురువారం స్వయం సహాయక సంఘాలకు ఋణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 14 గ్రూప్‌లకు ఒక కోటి 25 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఓ స్పెషల్ ఆఫీసర్ రవీంద్ర, ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ సాయిరామ్, ఎస్‌బిఐ మేనేజర్ ఎస్‌కె. ఇబ్రహీం, ఏపిఎం ఎం. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మహానాడును జయప్రదం చేయాలి



*హుజూర్‌నగర్‌టౌన్ మే 25 ప్రభాతవార్త*

ఈనెల 28న రాజమండ్రిలో ఎన్‌టిఆర్ శత జయంతి దినోత్సవం సందర్భంగా జరిగే మహానాడు కార్యక్రమంను జయప్రదం చేయాలని టిడిపి పార్లమెంట్ బిసిసెల్ అధ్యక్షుడు బెల్లంకొండ రామజోగి, పార్లమెంట్ అధికార ప్రతినిధి సోమగాని నరేందర్‌గౌడ్‌లు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పిలుపునిచా ్చరు. గురువారం టిడిపి పట్టణపార్టీ అధ్యక్షుడు ఎస్‌కె.అలీ అధ్యక్షతన పట్టణంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని ఎన్‌టిఆర్ ఏరా ్పటు చేసి పేదలకు ఉపయోగపడే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసి పేదలపాలిట దేవుడయ్యారని, అటువంటి మహనీయుడి శతజయంతి దినోత్సవంను అత్యంత వైభవంగా నిర్వహించాలని, తెలంగాణలో పార్టీకి పూర్వవైభవం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నలమాద శ్రీనివాస్‌యాదవ్, గార్లపాటి శ్రీను, ఎలక వెంకటేశ్వర్లుగౌడ్, వెంకట్రాంనాయక్, పొందూ రి సత్యనారాయణచౌదరి, ఆవులపాటి శ్రీను, కొమరాజు అంజి, మేకల వెంకటేశ్వర్లు, దొంతగాని సోమయ్య, వెంక టనారాయణ పాల్గొన్నారు.

## తెలంగాణ టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బయ్యు నారాయణ రెండోసారి నియామకం

*మోతె, మే 25, ప్రభాతవార్త:*



తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర కమిటీ విస్తరణలో భాగంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బుధవారం ప్రకటించిన జాబితాలో తెలంగాణ టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మోతె మండలంలోని రాఘవపురం గ్రా మానికి చెందిన బయ్యా నారాయణ రెండోసారి నియమితులయ్యారు. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. నాపై ఉంచిన నమ్మకాన్ని బాద్యతతో చేస్తానని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఆయనకు నాయకులు అభినందనలు తెలియజేశారు.

## పోస్టర్ ఆవిష్కరణ

*ఆలేరు, మే 25, ప్రభాతవార్త:*

ఈ నెల 27న జరిగే మహేంద్ర యువసేన రాష్ట్రస్థాయి పోటీలను విజయవంతం చేయాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమిది రవీందర్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జెడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్ ఆవరణంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని ఉద్దేశంతో మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో ఆలేరులో కప్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు ఏర్పాటు చేశామని, యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రౌండున్న పరిశీలన చేశారు.

## సమస్యలపై కార్మికులంతా సంఘటితంగా పోరాడాలి

*గరిడేపల్లి, మే25, ప్రభాతవార్త*

సమస్యలపై కార్మికులంతా సంఘటితంగా పోరాడి సాధించుకోవాలని హుజుర్‌నగర్ నియోజకవర్గ కార్మికసంఘం అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ అన్నారు. మండలంలోని కీతవారిగూడెంలో గురువారం మేళ్లచెర్వు, మఠంపల్లి,గరిడేపల్లి, హుజుర్‌నగర్ మండలాల ట్రాక్టర్ మెకానిక్‌ల సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొ ని మాట్లాడారు. మెకానిక్‌లంతా ఐక్యంగా ఉండాలని ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. మెకానికల్ ఇంజనీరింగ్ ఆటోమోబైల్ భవన నిర్మాణానికి శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి 3లక్షలు మంజూరు చేయించారని తెలిపారు. నేరేడుచర్ల పట్టణంలోని మెకానిక్ లకు ఆటోనగర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆటోనగర్ ఏర్పాటుకు స్థలం కెటాయించడం కూడా జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలు మెకానిక్ కుటుంబాలకు అందరికి అందేవిధంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పథకాల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జానకిరామయ్య, గుడిపాటి అనిల్‌కుమార్, నరసింహారావు, రాము, వెంకన్న, శ్రీను, జానయ్య, కాశయ్య, రాంబాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కంటి వెలుగు కార్యక్రమం

*హాలియా, ప్రభాతవార్త. మే 25:*

హాలియా మున్సిపాలిటీ ప్రాథమిక అరోగ్య కేంద్రం అధ్వర్యంలో జనవరి 18 నుంచి ఈనెల 23వ తేదీ వరకు నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయిందని హాలియా ప్రాథమిక అరోగ్య కేంద్రం డాక్టర్ రామకృష్ణ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉమ్మడి అనుముల మండలంలో 83 రోజుల పాటు మూడు టీంలు 41 గ్రామ పంచాయతీలు, 12 మున్సిపాలిటీ వార్డుల్లో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇందులో 30,405 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 4,589 మందికి దగ్గరి చూపు అద్దాలు, దగ్గరి చూపు, దూరపు చూపు 3,451 అద్దాలు అర్డర్ చేసి, 3,620 మందికి అర్డర్ చేసిన అద్దాలను పంపిణీ చేశామన్నారు. అదే విధంగా 1726 మందికి కంటి అపరేషన్లకు రిఫర్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్, డాక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

*మేళ్ళచెరువు మే 25 ప్రభాతవార్త*

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీసేవ ఉత్సవములు, హారతులు, అభిషేకములు, గుడిసేవలు, భజనలు, అన్నప్రసాద వితరణ, విశేషఅర్చనలు అత్యంత ఘనంగా జరిగా యి. ఈ కార్య క్రమాలలో కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేందర్‌శర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేడు బస్తీ దవాఖానాను ప్రారంభించనున్న మంత్రులు

*నేరేడుచర్లటౌన్ మే 25 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో రామాపురంలో రూ.13లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన బస్తీ దవాఖానాను రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, హుజూర్‌నగర్‌శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డిలు ఈనెల 26న ప్రారంభించనున్నారు. బస్తీ దవాఖానా ప్రారంభోత్సవ ఏర్పాట్లను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ పరిశీలించి పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, జిల్లా మలేరియా అధికారిణి బి.సాహితి, తహసిల్దార్ వి.సరిత, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, బసీ ్త దవాఖానా వైద్యాధికారి బండి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవఖానను పరిశీలించిన అదనపు కలెక్టర్

*గరిడేపల్లి, మే 25 ప్రభాతవార్త*

మండలంలోని రాయినిగూడెం గ్రామంలోని పల్లె దవఖానను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ పాటిల్ కేశవ్ పరిశీలించారు. శుక్రవారం రా ష్ట్ర మంత్రులు హరీష్‌రావు, జగదీష్‌రెడ్డి పర్యటనలు దృష్టిలో పెట్టుకుని దవఖానను పరిశీలించారు. ఆరోగ్యశాఖ మాత్యులు హరీష్‌రావు పల్లె దవఖానను రాయినిగూడెం లో ప్రారంభించే కార్య క్రమం షెడ్యూల్‌లో ఉండటంతో అదనపు కలెక్టర్ రాయినిగూడెం గ్రామం వచ్చి దవఖాన పరిస్థితిని ఇతర విషయాలను పరిశీలించారు. ఈసందర్భంగా అధికారులను, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: కందాళ



**నేలకొండపల్లి, మే 25 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి

వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు 31 మంది లబ్ధిదారులకు గాను రూ.10,43,000లు విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందచేసారు. ఈ సందర్భంగా పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ రోహిణీ కార్తె ప్రారంభమైనందున ఎండలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన చెప్పారు. అలాగే, నేలకొండపల్లి గ్రామంకు చెందిన తిర్వాయిపాటి వెంకటేశ్వర్లు కుమార్తె యామిని వివాహా వేడుకలకు పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి హాజరై నూతన వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్ , మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, కొండా కనకప్రసాదు, మల్లిఖారార్జున్, కుండా శ్రీనివాసరావు, బొలికొండ వెంకటనారాయణ, పగిడికత్తుల రాంబాబు, మాదాసు ఆదాం, వివిద గ్రామాలసర్పంచ్‌లు, ఎంపిటిసి మెంబర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీసీతారామచంద్రస్వామి ధ్వజస్తంభం ప్రతిష్టాపన

**నేలకొండపల్లి, మే 25 ప్రభాతవార్త:** చెన్నారం గ్రామం నందు శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయం ధ్వజస్తంభం, ముత్యాలమ్మతల్లి విగ్రహం ప్రతిష్టాపనలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 8గంటల 08 నిమిషాలకు హనుమాన్ సహిత శ్రీసీతారామలక్ష్మణస్వామి వారి దేవాలయం





ధ్వజస్దంభం, ముత్యాలమ్మతల్లి ప్రతిష్టా మహోత్సవం వేడుకలను వేదపండితులు తీర్ధం రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ అర్చకులు చల్లా హరినాథ్‌బాబు ఇతర వేదపండితులు వేదమంత్రోత్సవాలతో విజయవంతంగా జరిపించారు. ఈ సందర్భంగా పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి భక్తులకు అన్నదానం ప్రారంభించారు. అంతకు ముందు గ్రామ ప్రజల అభ్యర్ధన మేరకు దేవాలయం అభివృద్ధికి గాను ఆయన రూ.6లక్షలు విరాళంను నిర్వాహకులకు అందచేసారు. ఈ ప్రతిష్టా మహోత్సవం వేడుకలకు ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు, మధుకాన్ షుగర్స్ ఎండి నామా కృష్ణయ్య, కోదాడ మాజీ శాసనసభ్యుడు వేనేపల్లి



చందరరావు తదితరులు హాజరైనారు. ఈ ప్రతిష్టా మహోత్సవంలో ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్ధిక సాయం



**గుండాల ప్రభాతవార్త:** మండలంలో పరిపడగా గ్రామంలో చనిపోయిన సజ్జనం సోమయ్య కుటుంబానికి రూ.10వేలు ఆర్ధిక సాయం,అలాగే ఇంద్రాల బాలచందర్ కుటుంబానికి రూ.5వేలను మృతుల కుటుంబాలకు స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఆర్ధిక సాయం అందజేసి బాధితులను అక్కున చేర్చుకోవడానికి ముందుకు రావడం అభినందనీయమని బీఆర్ఎస్ నాయకులు కొనియాడారు. గ్రామశాఖ అధ్యక్షులు అనంతల చంద్రశేఖర్, ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, ఉపసర్పంచ్ తోటకూరి శ్రీనివాస్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు దుదుకు ఉప్పలయ్య, మాజీ ఎంపీటీసీ, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ బోయిని రాంమల్లు, మాజీ సర్పంచ్ వెంగల రాఘవులు, ప్రధాన కార్యదర్శి గజ్జలి నాగరాజు, వార్డు సభ్యులు సరిత సోమయ్య, పానుగంటి మంజుల, పరుశరాములు, ఇంద్రాల యాకమ్మ, సుధాకర్ సీనయర్ నాయకులు బూడిద వెంకటయ్య, కొండబోయిన చంద్రయ్య, గోల్కొండ బిక్షపతి, పానగంటి యాదగిరి, జట్టంగి మల్లేష్, గోల్కొండ రవి, పానుగంటి నరసయ్య పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన కౌన్సిలర్




**భువనగిరి ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని 35వ వార్డు కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీవాణి మాట్లాడుతూ.. వార్డులో ప్రతి ఒక్కరు కంటి సామర్ధ్యాన్ని పరీక్షించుకొని డాక్టర్ల సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. కంటి చూపు లోపము వృద్ధులకే కాకుండా చిన్న వయసులో ఉన్న ఎవరికైన కంటి చూపు మందగించడం, దూరం చూపు, దగ్గర చూపు లోపాలు ఉంటాయని, ఆహార పదార్ధాల ద్వారా కంటి సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ నేపధ్యంలో ముందస్తుగా ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకున్న వారందరికీ కంటి అద్దాల మందులను అందజేశారు. కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేసిన కౌన్సిలర్ శ్రీనివాణిని ప్రజలు అభినందించారు. కంటి వెలుగు పరీక్షల క్యాంపు మూడు రోజులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిబాబు, శ్రీను, రమేష్, స్వామి, క్యాంపు కోఆర్డినేటర్ బషీరుద్దీన్, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.




## సిపిఐ ప్రజాగర్జన వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



**నేలకొండపల్లి, మే 25 ప్రభాతవార్త:** వచ్చే జూన్ 4వ తేదీన కొత్తగూడెం నందు జరుగనున్న సిపిఐ ప్రజాగర్జన బహిరంగసభను విజయవంతం చేయాలని కోరుతూ నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు గురువారం పాతకొత్తూర్ నందు వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ పార్టీ ఉపాధ్యక్షుడు కనకబండి సీతారాములు, మండల సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, నాయకులు బాగం నర్సింహరావు, మల్లెబోయిన ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మదర్



## డెయిరి ఆర్ధిక సాయం

**రాజాపేట ప్రభాతవార్త:** మండలంలోని పాముకుంట పాల సొసైటీకి చెందిన సొసైటీ డైరెక్టర్ పొన్నెబోయిన జహంగీర్ 4 రోజుల క్రితం బైక్‌పై నుండి పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించగా గురువారం నార్మల్ మదర్ డెయిర్ నుండి రూ.5వేలు, సొసైటీ నుండి రూ.5వేలు, మొత్తం రూ.10వేలు, స్థానిక డెయిరి మేనేజర్ అంబాల రవీందర్, సొసైటీ చైర్మన్ రాపోలు అంజిరెడ్డి ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించి ఆర్ధిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు చిగుళ్ల రాములు, గడ్డం కుమార్, గుంటి స్వామి, గొడుగు కర్ణాకర్, చిగుళ్ల బాలయ్య, రాపోలు వసంత, గొడుగు చంద్రమ్మ, నీలం అశోక్, డెయిరి సూపర్‌వైజర్ డి.రాములు, రమేష్, యాకుబ్, పాడి రైతులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం

**వలిగొండ ప్రభాతవార్త:** మండలంలోని మొగిలిపాక గ్రామంలో గ్రామపంచాయతీలో కారోబార్‌గా పనిచేస్తున్న బోలుగుల కుమార్ తండ్రి బోలుగుల నర్సింహ ఆనారోగ్యంతో మృతి చెందగా గురువారం మచ్చగిరిగుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి అతని కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.10వేలు ఆర్ధిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బిక్షపతి, ఉపసర్పంచ్ నర్సింహ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బిక్షపతి, మొగిలిపాక నర్సింహ, విష్ణు, సత్యరాములు తదితరులు

# మోటర్ సైకిళ్ల దొంగలు అరెస్టు

**-రూ.4.50లక్షల విలువగల 7 మోటర్ సైకిళ్లు స్వాధీనం**

**-మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు**



**మణుగూరు, ప్రభాతవార్త, మే 25ః**

మణుగూరు పరిసర ప్రాంతాల్లో మోటర్ సైకిళ్లు చోరి చేసిన ముగ్గురు నిందితులను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.4.50లక్షల విలువగల 7 మోటర్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు మణుగూరు డీఎస్పీ ఎస్వీ. రాఘవేంద్రరావు తెలిపారు. ఆయన గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మణుగూరు మండలం అశోక్‌నగర్‌కు చెందిన ఎస్కె అక్బర్, తెడ్డు మహేష్‌లతో పాటు మరో మైనర్ బాలుడు ముగ్గురు కలిసి పల్సర్‌బైక్‌పై అశ్వాపురం వెళ్తుండగా గురువారం స్థానిక హనుమాన్ టెంపుల్ వద్ద మణుగూరు సీఐ ముత్యం రమేష్, ఎస్సై బట్టా పురుషోత్తంలు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. వీరు వెళ్తున్న బైక్ ఆపి వాహానానికి సంబందించిన పత్రాలు, లైసెన్స్ అడగా సమాధానం చెప్పకుండా పారిపోవడానికి ప్రయత్నించడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా మణుగూరులోని పీవీ కాలనీ, సమితిసింగారం, రాజీవ్‌గాంధీనగర్, అశోక్‌నగర్, చేపలమార్కెట్ ఏరియా తదితర ప్రాంతాల్లో మోటర్ సైకిళ్ల చోరీలకు పాల్పడినట్లు, అందులో ఒక బైక్‌ను భద్రాచలంలో అమ్మి అట్టిడబ్బులతో జలసాలు చేసుకోనుటకు వెళ్తున్నట్లు అంగీకరించగా వారి వద్ద నుంచి 7 మోటర్ సైకిళ్లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో సీఐ ముత్యం రమేష్, ఎస్సై బట్టా పురుషోత్తం, పోలీస్ సిబ్బంది కె. వెంకటేశ్వర్లు, రామకృష్ణలు పాల్గొన్నారు.



## మనోహరంగా రామయ్య కళ్యాణం, పట్టాభిషేకం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం, పట్టాభిషేక మహోత్సవం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును,పట్టాభిషేక మహోత్సవాలను కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## నిషేధిత గంజాయి పట్టివేత

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**

భద్రాచలం స్టేషన్ పరిధిలో గురువారం రూట్ వాచ్, వాహనాల తనిఖీలు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారంపై చింతూరు నుండి గంజాయి రవాణా(ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం) భద్రాచలం మీదుగా హైదరాబాద్‌కు, గోదావరి వంతెన భద్రాచలం సమీపంలోని అంబేద్కర్ సెంటర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ చెక్ పోస్ట వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. భద్రాచలం ఎక్సైజ్ చెక్‌పోస్ట్‌తో డ్రై గంజాయి 4.5 కిలోలతో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. పల్సర్ బైక్, రెండు మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.

## విత్తనాల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు





**-తనిఖీలు నిర్వహించిన సీ.ఐ నాగరాజురెడ్డి, ఏవో అనిల్‌కుమార్**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణ విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్, పట్టణ సీఐ నాగరాజులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా రామ్‌సాయి అగ్రోస్, రోహణి ఆగ్రో కెమికల్స్ దుకాణాలను తనిఖీ చేసిఇన్వాయిస్ స్టాక్స్ రిజిష్టర్‌లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా మిర్చి, పత్తి రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి, విధిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆమోదిత లైసెన్సు డీలర్‌ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నకిలీ విత్తనాలను అరికట్టడానికి అగ్రికల్చర్, పోలీసు సంయుక్తంగా టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేసి, ఉక్కుపాదంతో అణిచివేయాలని ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేయగా, ఇందులో భాగంగానే విత్తన షాపులను, గోడౌన్‌లను తనిఖీ చేశారు. ఈ వానాకాలం సీజన్ ముగిసేంతవరకు విత్తన దుకాణాలపై తనిఖీలు యద్దేశ్చగా ఉంటాయి. దీనికి గాను మండల జిల్లా స్థాయిలలో పలు టీమ్‌లను రంగంలోకి దింపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**మణుగూరు, ప్రభాతవార్త, మే 25ః**

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మణుగూరు మండలానికి చెందిన తమ్మినేని యాదగిరి రూ.52వేలు, టి, విజయ్‌కుమార్‌కు రూ.48వేలు, తోటకూరి సతీష్‌కు ంరూ.44వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల. పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, అడపా వెంకటేశ్వరరావు, దండా రాధాకృష్ణ. రవిప్రసాద్, సృజన్, శ్రీను, హర్ష, రమేష్, రమణ, నాగేశ్వరరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.







